www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
16 జూలై 2023
సంపుటి:1 సంచిక:267

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ దిశగా మరిన్ని చర్యలు

-పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

-ప్రపంచ దేశాలన్నీ ఏకతాటిపై పని చేద్దామని పిలుపు

-ఐక్యరాజ్యసమితి హైలెవల్ పొలిటికల్ ఫోరం వేదికపై కేంద్రమంత్రి ప్రసంగం

2 లో



హైదరాబాద్ - విశాలభారతి: రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ విషయంలో కాంగ్రెస్ పార్టీ తన అసలు స్వరూపాన్ని బయటపెట్టుకున్నదని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు అన్నారు. రాష్ట్రంలో ఉన్న 95 శాతం మంది రైతన్నలకు మూడు గంటల విద్యుత్ సరఫరా చాలు అంటూ... ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను మంత్రి కేటీఆర్ కోరారు. కదం తొక్కాలి. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ఇస్తే ఉచిత విద్యుత్తు రద్దు చేస్తుందన్న మాటను ప్రజాబాహుళ్యంలోకి మరింతగా తీసుకువెళ్లేందుకు, టిఆర్ఎస్ పార్టీ మూడు పంటలు కావాలా... కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంటు కావాలా అన్న నినాదంతో కదం తొక్కాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఇప్పుడిప్పుడే బాగుపడుతున్న తెలంగాణ రైతన్న బతుకులో చీకట్లు నింపే కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంటు చాలు అన్న వాదన ప్రతి గ్రామంలో, ప్రతి రైతు ఇంట్లో చర్చ జరగాల్సిన అవసరం ఉన్నదని కేటీఆర్ అన్నారు.

### కాంగ్రెస్ కి మద్దతు ఇస్తే

# ఉచిత విద్యుత్తు రద్దే

కాంగ్రెస్ కరెంట్ విధానంపైన ప్రతి గ్రామంలో చర్చ జరగాలి

ఇదే అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ఈనెల17 నుంచి 10 రోజులపాటు రైతు సమావేశాలు

కాంగ్రెస్ కరెంటు కుట్రలపై ప్రతి గ్రామంలో చర్చ

మూడు పంటలు టిఆర్ఎస్ నినాదం

మూడు గంటల కరెంటు కాంగ్రెస్ విధానం పేరిట సమావేశాలు

రైతు వ్యతిరేక కాంగ్రెస్ కుట్రను రైతాంగానికి వివరించాలి

కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలా... కరెంట్ వెలుగుల బిఆర్ఎస్ కావాలా

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మినిస్టర్ కే. తారక రామారావు

**ఉచిత విద్యుత్తు ఎట్లా అనుచితం?**

ఒకవైపు రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది రైతన్నల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకువచ్చేందుకు రైతు సంక్షేమ కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎంతగానో పాటుపడుతుందని తెలిపిన కేటీఆర్, రైతుల పట్ల వ్యవసాయ రంగం పట్ల తనుకున్న గుడ్డి వ్యతిరేకతతో కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్తు అనుచితమంటు మాట్లాడిందన్నారు. 2001లో వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు వ్యాఖ్యలను ప్రస్తావించిన కేటీఆర్, ఈరోజు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

..మిగతా |2| లో



### టీఆర్ఎస్‌కు మొట్టమొదటగా

# నిధుల సాయం టీడీపీదే

## వాటితోనే ఫ్లెక్సీలు, పార్టీ సభ్యత్వ పుస్తకాలు ముద్రణ

పార్టీ ఫిరాయించిన వాళ్లే ఇవాళ కేసీఆర్ చుట్టూ ఉన్నారు

విద్యుత్ చాలా ముఖ్యమని కాంగ్రెస్ కు తెలుసు

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**తెలంగాణ బ్యూరో-విశాల భారతి:**
తెలంగాణకు విద్యుత్ చాలా ముఖ్యమని కాంగ్రెస్‌కు తెలుసని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. టీడీపీ ప్రభుత్వం 25,000 మంది మీద విద్యుత్ కేసులు పెట్టిందని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వేలాది మంది అసెంబ్లీ ముట్టడికి తరలి వచ్చారని చెప్పారు. ఇందులో భాగంగానే బషీర్‌బాగ్ వద్ద రైతులపై జరిగిన కాల్పుల్లో ముగ్గురు చనిపోయారని చెప్పారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆనాడు టీడీపీకి సంబంధించిన హెచ్ఆర్‌డీ ఛైర్మన్‌గా కేసీఆర్ ఉన్నారని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి మంత్రిగా.. గుత్తా సుఖేందర్‌రెడ్డి కీలక నేతగా ఉన్నారని చెప్పారు. కేసీఆర్, పోచారం, గుత్తా వీళ్లంతా కలిసి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ విధానాన్ని సమర్థించారని ఆరోపించారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాల్లో కేసీఆర్, పోచారం భాగస్వాములేనని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్‌కు మొట్టమొదటగా నిధుల సాయం చేసింది.. టీడీపీ నేత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఇచ్చిన కోటి రూపాయలతోనే తెలంగాణ రాష్ట్ర సమితి ఫ్లెక్సీలు, పార్టీ సభ్యత్వ పుస్తకాలు ముద్రించారని చెప్పారు. చంద్రబాబుతో అంటకాగి బషీర్‌బాగ్ కాల్పుల ఘటనకు కారణమయ్యారని విమర్శించారు. బషీర్‌బాగ్ కాల్పుల ఘటన తర్వాత కూడా 9 నెలల పాటు కేసీఆర్ తెలుగుదేశంలోనే ఉన్నారని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హరీశ్‌రావుకు రాజకీయ భిక్ష పెట్టింది రాజశేఖర్‌రెడ్డి అని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. వార్డు మెంబర్‌గా గెలవని హరీశ్‌ను మంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే 2009లో టీడీపీతో పొత్తు పెట్టుకుంది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ జీవితమంతా కాంగ్రెస్, తెలుగుదేశం పైనే ఆధారపడ్డారని వివరించారు. బొగ్గుగనులు ఉన్నచోటనే థర్మల్ విద్యుత్ కేంద్రాలను నెలకొల్పుతామని

..మిగతా |2| లో



## సిక్త్ ఫేజ్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్

### ప్లాస్టిక్ నివారణ దిశగా అడుగులు

### ఎంపీ సంతోష్ కుమార్ ప్రకటన

**తెలంగాణ బ్యూరో-విశాల భారతి:**
మూడు మొక్కలతో ప్రారంభమైన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఐదేళ్లు పూర్తి చేసుకొని ఇప్పుడు లక్షల మొక్కలతో ఆరో వసంతంలోకి అడుగుపెట్టిందని ఎంపీ జోగినపల్లి సంతోశ్‌కుమార్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల రిజర్వ్ ఫారెస్ట్‌లో మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, గంగుల కమలాకర్, సీఎస్ శాంతి కుమారి, స్థానిక శాసన సభ్యులు సుంకె రవిశంకర్ లతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో సంతోశ్ పాల్గొన్నారు. ఈ క్రమంలోనే తొలి దశలో కొడిమ్యాల రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో మొత్తం.. 1,094 ఎకరాల అటవీ భూమిని గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా దత్తత తీసుకుంటున్నట్లు సంతోశ్ కుమార్ ప్రకటించారు. ఆరో విడతలో పచ్చదనం పెంపు, ప్లాస్టిక్ కాలుష్యం, నియంత్రణ, అవగాహనపై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ప్రతి ఒక్కరికీ సంతోశ్ ధన్యవాదాలు తెలిపారు. కొండగట్టు దేవాలయాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దేందుకు.. సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. ఎంపీ సంతోశ్ కుమార్.. రూ.1.4 కోట్లతో కొండగట్టు అటవీ ప్రాంతాన్ని దత్తత తీసుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా.. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 265 కోట్ల మొక్కలను నాటామని వివరించారు. దీంతో అన్ని పల్లెలు, పట్టణాలు పచ్చదనాన్ని సంతరించుకున్నాయని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు కొండగట్టు వద్ద ఎంపీ సంతోశ్ కుమార్ హరితహారం సందర్భంగా పోలీసుల అత్యుత్సాహం.. భక్తులకు ఆగ్రహం తెప్పించింది. ఎంపీతో పాటు మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, గంగుల కమలాకర్ వస్తున్నారన్న సమాచారంతో.. ఉదయం 9 గంటల నుంచే అధికారులు దర్శనాలు నిలిపివేశారు. ఈ క్రమంలోనే ప్రజాప్రతినిధులు దాదాపు రెండు గంటల తర్వాత ఆలయానికి చేరుకున్నారు. మరోవైపు భక్తుల వాహనాలను గుట్ట వద్దకు అనుమతించకపోవడంతో.. వారు పిల్లాపాపలతో దాదాపు రెండు కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దర్శనం అనంతరం నాచుపల్లి మార్గంలో హరితహారం

..మిగతా |2| లో

# బండితో గాంధీ పదవికి గండి..!

- హాట్ టాపిక్ గా శేరిలింగంపల్లి నియోజకవర్గం
- టికెట్ రేసులో దూసుకుపోతున్న బండి
- ప్రజల నమ్మకం బండి సొంతం
- టికెట్ ఇచ్చేందుకు అధిష్టానం సుముఖం
- నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో బండి దూకుడు
- నిరంతరం ప్రజలతో మమేకం బండి అదనపు బలం
- 9 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న గాంధీపై వ్యతిరేక పవనాలు




**శేరిలింగంపల్లి-విశాలభారతి**
బీఆర్ఎస్ పార్టీలో శేరిలింగంపల్లి నియోజకవర్గం హాట్ టాపిక్ గా మారింది. బీఆర్ఎస్ టికెట్ తమదంటే తమదని సిట్టింగ్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, బీఆర్ఎస్ సీనియర్ నేత బండి రమేష్ పోటా పోటీగా ప్రచారం చేసుకుంటున్నారు. బండి రమేష్ మరో అడుగు ముందుకేసి మియాపూర్‌లో ఎన్నికల ప్రచారం కార్యాలయాన్ని ప్రారంభించి రేసులో దూసుకుపోతున్నారు. గత 40 ఏండ్ల పాటు రాజకీయాల్లో ఉండటం, ప్రజలతో మమేకం కావడం, నిరంతరం ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలు బండి గులాబీ టికెట్ రేసులో ముందున్నట్లు తెలుస్తోంది. తాజాగా తన బర్త్ డే సందర్భంగా రాజకీయ ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించినట్టేనని పార్టీ శ్రేణులు అంటున్నాయి. బర్త్ డే పార్టీకి వేలాది మంది అభిమానులు, స్నేహితులు, సన్నిహితులు, పార్టీ క్యాడర్, సీనియర్ నేతలు, పార్టీ కార్పొరేటర్లు తరలివచ్చి తమ మద్దతును బండి రమేష్‌కు తెలియజేశారు. శేరిలింగంపల్లికి కాబోయే ఎమ్మెల్యే బండి రమేష్ అంటూ నినాదాలు చేసి మద్దతును ప్రకటించారు.

**బండికే అవకాశాలు పుష్కలం**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎక్కువగా ఆంధ్ర ప్రాంత ఓటర్ల ప్రాబల్యం ఉన్నప్పటికి వారితో పాటు తెలంగాణ ప్రాంత వాసులు కూడా ఇక్కడ అధికంగా ఉంటారు. అయితే వారి

..మిగతా |2| లో




## ఉద్యోగాలు లేక నిరుద్యోగులు..

# జీతాలు రాక ఉద్యోగులు..

### వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి..

**హైదరాబాద్ విశాల భారతి:** రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు.. జీతాలు రాక ఉద్యోగులు ఆందోళన చెందుతున్న బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి మండిపడ్డారు. దొర పాలనలో జనాలకు ఆత్మహత్యలే శరణ్యం. ఉరి తాళ్ళే దిక్కుయని ఆవేదన వ్యక్తం చేశారు. నాలాగా మరొకరికి కష్టం రాకూడదని లేఖలు రాసి మరీ ప్రాణాలు వదులుతున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం కనువిప్పు కలగలడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాల కోసం, పథకాల కోసం చేసుకొనే ఆత్మహత్యలు దొర బంగారు పాలనకు నిదర్శనమని విమర్శించారు.



## మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు

# గుడ్‌న్యూస్

- ఈ నెల నుంచి పెరిగిన జీతాలు
- మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడి

**హైదరాబాద్ విశాలభారతి:** పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులకు సూచించారు. నాణ్యమైన ఆహారాన్ని అందించేలా పర్యవేక్షణ పెంచాలని ఆమె సూచించారు. ప్రాథమిక విద్యలో అభ్యసన సంక్షోభాన్ని నివారించి.. భాష, గణిత సామర్థ్యాలను పెంచేందుకు అమలు చేస్తున్న తొలిమెట్టు కార్యక్రమానికి ప్రత్యేక వార్షిక ప్రణాళిక ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో జిల్లా విద్యాశాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆమె.. పాఠశాల విద్యార్థుల్లో సామర్థ్యాలను గుర్తించేందుకు ఈ సంవత్సరం నుంచి ప్రతి ఏటా రాష్ట్రస్థాయి సర్వే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సర్వే ఫలితాల ఆధారంగా భవిష్యత్‌లో చర్యలు చేపడతామన్నారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలు సమీపించిన తరువాత తొందరపడకుండా ఇప్పటి నుంచే

..మిగతా |2| లో

## కాంగ్రెస్ కి మద్దతు ఇస్తే
# ఉచిత విద్యుత్తు రద్దే

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు శిష్యుడే అని, అందుకే చంద్రబాబు రైతు, వ్యవసాయ వ్యతిరేక ఆలోచన విధానంతోనే ఉచిత విద్యుత్తుపైన అడ్డగోలుగా మాట్లాడారన్నారు. అందుకే రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలుగు కాంగ్రెస్, చంద్రబాబు కాంగ్రెస్ అన్న విషయాన్ని ప్రజలకు తెలియచెప్పాలన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచిత విద్యుత్తు వద్దు అంటూ కేవలం మూడు గంటల విద్యుత్ చాలు అంటూ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు గొడ్డలి పెట్టు అని అందుకే తెలంగాణ రైతన్నలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కి వ్యతిరేఖంగా స్పందించారన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తే ఉచిత విద్యుత్తు రద్దు అవుతుందన్న విషయాన్ని ప్రజలకు తెలియచెప్పేలా 17వ తేదీ నుంచి పది రోజులపాటు రాష్ట్రంలోని అన్ని రైతు వేదికల వద్ద రైతు సమావేశాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ సూచించారు.

**ప్రతి రైతు వేదిక వద్ద పంచాయతీ**

ప్రతి రైతు వేదిక వద్ద కనీసం 1000 మంది రైతులకు తగ్గకుండా ఈ సమావేశాన్ని నిర్వహించాలని, ఈ సమావేశ నిర్వహణ బాధ్యతను స్వయంగా పార్టీ ఎమ్మెల్యేలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్తుపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేయాలన్నారు. ఒక ఎకరానికి ఒక గంట విద్యుత్ సరిపోతుందంటూ, 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతాంగాన్ని అవమానించడమే అని, అందుకే కాంగ్రెస్ పార్టీ వెంటనే తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఈ రైతు సమావేశాల్లో తీర్మానం చేయాలన్నారు. ఈ సమావేశాల్లో కాంగ్రెస్ పాలనలో ఉన్న కరెంటు కష్టాలను భారత రాష్ట్ర సమితి పాలనలో అందుతున్న కరెంటు పరిస్థితులను రైతులకు వివరించాలని పార్టీ శ్రేణులను కోరిన కేటీఆర్, కటిక చీకట్లో కాంగ్రెస్ పార్టీ కావాలా, రైతు జీవితాల్లో కరెంటు వెలుగులు నింపిన టిఆర్ఎస్ కావాలా తెలుసుకోవాలని రైతులను కోరాలన్నారు.

# సిక్త్ ఫేజ్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్

మొదటిపేజీ తరువాయి

కార్యక్రమానికి ఎంపీ సంతోశ్‌కుమార్ హాజరయ్యారు. దీంతో పోలీసులు ఆ మార్గంలో ట్రాఫిక్‌ను నిలిపివేయడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం టిఫిన్లు చేయకుండా వచ్చామని.. ఎన్ని గంటలు ఇలా రోడ్డుపై వేచి ఉండాలని వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో భక్తులను అనుమతించడంతో చిన్న పిల్లలతో కాలినడకన వాహనాల వద్దకు చేరుకున్నారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు గుడ్‌న్యూస్

మొదటిపేజీ తరువాయి

చర్యలు చేపట్టాలన్నారు. మన ఊరు మన బడి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రూ.కోటి కన్నా ఎక్కువ వ్యయమయ్యే పనులను పాఠశాల నిర్వహణ కమిటీల ద్వారా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పలు జిల్లాల్లో విద్యార్థులకు యూనిఫాంలు అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయని.. డీఈవోలకు మంత్రి తెలిపారు. వారం రోజుల్లోగా విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు అందకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పెంచిన జీతాలు ఈ నెల నుంచి అమలు: రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెంచిన వేతనాలను ఈ నెల నుంచి అందజేయనున్నట్లు వెల్లడించారు. వేతనాలను పెంచడం వలన రాష్ట్రంలోని 54 వేల 201 మంది కుక్ కమ్ హెల్పర్లకు లబ్ది చేకూరుతుందని మంత్రి వివరించారు. దీని వలన ప్రభుత్వానికి ఏటా రూ.108 కోట్ల 40 లక్షల అదనపు భారం పడుతుందని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యా సంచాలకులు శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు మొట్టమొదటగా
# నిధుల సాయం టీడీపీనే

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి అన్నారని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. సచివాలయంలోకి ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా వెళ్లలేని దుస్థితి ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయించిన వాళ్లే ఇవాళ కేసీఆర్ చుట్టూ ఉన్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వాళ్లను.. ముఖ్యమంత్రి దగ్గరకు రానీయటం లేదని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే స్పీకర్, మండలి ఛైర్మన్ రాజకీయాల గురించి మాట్లడటం నైతికత కాదని రేవంత్‌రెడ్డి హితవు పలికారు.



# తెలుగుదేశం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి..

- **పార్టీ శ్రేణులకు టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపు..**
- **నల్గొండ నియోజకవర్గ ఇంచార్జ్ ఆధ్వర్యంలో "తెలుగుదేశం పిలుస్తోంది రా..కదలి రా".. పోస్టర్ "ను విడుదల చేసిన కాసాని..**

హైదరాబాద్‌విశాల భారతి: ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా అన్ని గ్రామాలలో కార్యక్రమాలు చేపట్టి నందమూరి తారక రామారావు.. బడుగు బలహీన వర్గాల కోసం చేసిన అభివృద్ధిని,నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచం మొత్తం గుర్తించే విధంగా చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుపుతూ.. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో టిడిపి నల్లగొండ ఇంచార్జీ యల్.వి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదలి రా"...అనే గోడ పోస్టర్ ను రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ సమక్షంలో ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు, ఖమ్మం పార్లమెంటు అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం, ప్రధాన కార్యదర్శి జక్కిలి ఐలయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.భిక్షపతి ముదిరాజ్, నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు యాద గౌడ్, అచ్చంపేట్ ఇంచార్జ్ మోపతయ్య, నల్లగొండ పట్టణ పార్టీ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, కనగల్ మండల పార్టీ అధ్యక్షులు దోటి సైదులు, నల్గొండ పార్లమెంట్ కార్యదర్శి ఏం కె ఐ సిద్ధిక్, నాయకులు దాడి మధుసూదన్ రెడ్డి, గంగాధర్ స్వరాజ్, వీర్ల పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జలదిగ్బంధంలో చిక్కుకున్నా పాలకులు పట్టించుకోవడంలే..

- **బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్..**



**తెలంగాణ బ్యూరోవిశాల భారతి:**. దిందా వాగు ఉధృతికి జలదిగ్బంధంలో చిక్కుకొని వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఆధిపత్య పాలకులు పట్టించుకోవడంలేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు.కొమురం భీమ్ జిల్లా చింతలమానేపల్లి మండలం దిందా గ్రామం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న దిందా వాగును శనివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. దిందా వాగు ఉధృతికి ఏరుదాటే దారి లేక జలదిగ్బంధంలో చిక్కుకుని రాకపోకలు నిలిచిపోయి విద్య,వైద్యం లేక అనేక అవస్థలుపడుతున్నారని తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. వర్షాకాలం అంటేనే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొందన్నారు.2017 లోనే దిందా వాగుపై రూ.2 కోట్లతో వంతెనల నిర్మాణం మంజూరై,స్థానిక ఎమ్మెలే భూమి పూజ చేసినా ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఏళ్లు గడుస్తున్నా పనులు ప్రారంభానికి నోచుకోలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వంతెన నిర్మాణంపై దృష్టి సారించకపోవడంతో స్థానికులకు శాపంగా మారిందన్నారు.గతంలో వాగు ఉధృతికి ఇద్దరు వ్యక్తులు మరణించారని తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ స్పెషల్ డెవలప్మెంట్ నిధుల కింద నిధులు మంజూరు చేసి వంతెనలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కేవలం కాంట్రాక్టర్ల కమిషన్ల కోసమే ప్రజలకు అవసరం లేని సెక్రటేరియట్,రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణాలకు వేలకోట్లు బడ్జెట్ కేటాయిస్తున్నారని విమర్శించారు.ఈ పర్యటనలో నియోజకవర్గ ఇంచార్జి అర్షద్ హుస్సేన్,జిల్లా ఇంచార్జ్ సోయం చిన్నయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రవీణ్, జిల్లా కోశాధికారి నవీన్, మండల అధ్యక్షులు లాన్సు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ దిశగా మరిన్ని చర్యలు




**వెబ్ డెస్క్ విశాల భారతి:** ప్రకృతిని కాపాడుకుంటూ.. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ పరస్పర సమన్వయంతో.. ముందుకెళ్లినప్పుడే సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి చేరుకోవచ్చని భారత పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇందుకోసం ప్రపంచ దేశాలన్నీ ఏకతాటిపైకి వచ్చి పని చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. పర్యాటక రంగంలో ఆర్థిక ప్రగతి, సామాజిక, పర్యావరణ సుస్థిరత అంశంపై న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి హైలెవల్ పొలిటికల్ ఫోరం వేదికగా జరిగిన సదస్సులో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రసంగించారు. ఈ సమావేశంలో భారతదేశం తరఫున పాల్గొనడం గర్వంగా ఉందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునే క్రమంలో గత దశాబ్ది కాలంగా ఆర్థిక, సామాజిక, పర్యావరణ స్థిరత్వమే ప్రధాన ఎజెండాగా చేపట్టిన పాలసీలు, ప్రాధాన్యతలతో భారత్ సాధిస్తున్న ప్రగతిని వివరించారు. గత పదేళ్లుగా పర్యావరణ సుస్థిరత కోసం మోదీ సర్కారు చేస్తున్న కృషి కారణంగా.. నేడు టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశాలకు ఎజెండా నిర్దేశించడంతో పాటు ముందుండి విజయవంతంగా నడిపామని తెలిపారు. జీ20 ప్రెసిడెన్సీ ద్వారా పర్యాటక వర్కింగ్ గ్రూపు సమావేశాలు నిర్వహించామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. దీంతో పాటుగా గోవాలో జూన్‌లో జరిగిన జీ20 సభ్యదేశాలు, ఆతిథ్య దేశాల పర్యాటక మంత్రుల సమావేశంలో ఏకగ్రీవంగా 'గోవా రోడ్ మ్యాప్'కు ఆమోదం తెలిపిన విషయాన్ని సభలో ప్రస్తావించారు. ఈ గోవా రోడ్ మ్యాప్‌లో.. గ్రీన్ టూరిజం, డిజిటలైజేషన్‌లో భాగంగా పర్యాటక రంగంలో సుస్థిరత, సమగ్రతను సాధించేందుకు డిజిటలైజేషన్ ద్వారా ఓ ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.

స్కిల్స్‌లో భాగంగా యువత నైపుణ్యాలకు పదును పెడుతూ పర్యాటక రంగంలో ఉపాధి, వ్యాపార సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకున్నామని కిషన్‌రెడ్డి తెలిపారు. పర్యాటక రంగంలోని ఎంఎస్ఎంఈలకు, స్టార్టప్‌లకు, ప్రైవేటు రంగానికి సరైన ప్రోత్సాహాన్ని అందిస్తూ.. సృజనాత్మకతకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. డెస్టినేషన్ మేనేజ్‌మెంట్ అనే ఐదు కీలకమైన అంశాలపై ఏకగ్రీవంగా ఆమోదించామని కేంద్రమంత్రి గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచనల మేరకు.. ఘనమైన భారతదేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వం కేంద్రంగా పర్యాటకాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రపంచస్థాయి మౌలిక వసతుల కల్పనతో ముందుకెళుతున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు, వారసత్వాన్ని కాపాడుకునేందుకు.. వివిధ దేశాలతో కలిపి థీమ్ బేస్డ్.. బుద్ధిస్ట్ సర్క్యూట్, రామాయణ సర్క్యూట్, హిమాలయన్ సర్క్యూట్, హెరిటేజ్ సర్క్యూట్ మొదలైన వాటిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. మోదీ ఇటీవలే పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా మిషన్ లైఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ప్రపంచం 2030 నాటికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునే క్రమంలో.. ఇప్పటివరకు ఎలాంటి ప్రగతిని సాధించారో సమావేశంలో వివరించారు.

# ఈ నెల 17 నుంచి బీఆర్ఎస్ రైతు సమావేశాలు

- **10 రోజుల పాటు నిర్వాహణ**
- **మంత్రి కేటీఆర్ టెలికాన్ఫరెన్స్**
- **హస్తం పార్టీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్**
- **రైతు సమావేశంలో తీర్మానం చేయాలని పార్టీ శ్రేణులకు సూచన**




**తెలంగాణ బ్యూరోవిశాల భారతి:** ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఈ నెల 17 నుంచి పది రోజుల పాటు రైతు సమావేశాలు నిర్వహించాలని భారత్ రాష్ట్ర సమితి నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి రైతు వేదిక వద్ద కనీసం వెయ్యి మంది అన్నదాతలు ఉండేలా సమావేశాలు నిర్వహించాలని కేటీఆర్ పేర్కొన్నారు. ఎకరానికి ఒక గంట విద్యుత్ సరిపోతుందంటూ.. 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ.. కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతాంగాన్ని అవమానించడమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. హస్తం పార్టీ వెంటనే అన్నదాతలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ.. ఈ రైతు సమావేశాల్లో తీర్మానం చేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలను.. బీఆర్ఎస్ పాలనలో విద్యుత్ పరిస్థితులను కర్షకులకు వివరించాలని పార్టీ శ్రేణులను కేటీఆర్ కోరారు. ఈ క్రమంలోనే కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలా..? రైతు జీవితాల్లో విద్యుత్ వెలుగులు నింపిన బీఆర్ఎస్ కావాలా.. తేల్చుకోవాలని అన్నదాతలను కోరాలన్నారు. మరోవైపు రైతు సమావేశాల నిర్వహణ బాధ్యత ఎమ్మెల్యేలదేనని తెలిపారు. కాంగ్రెస్‌కు మద్దతిస్తే ఉచిత విద్యుత్ రద్దు చేస్తుందన్న విషయాన్ని.. ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. మూడు పంటల భారత్ రాష్ట్ర సమితి కావాలా.. మూడు గంటల కరెంట్ హస్తం పార్టీ కావాలా అనే నినాదంతో కదం తొక్కాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. ఇప్పుడిప్పుడే బాగుపడుతున్న తెలంగాణ రైతన్న బతుకులో చీకట్లు నింపేందుకు.. కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంట్ చాలంటోందని కేటీఆర్ మండిపడ్డారు. ఈ విషయం ప్రతి రైతు ఇంట్లో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. కర్షకులకు ఉచిత విద్యుత్‌పై హస్తం పార్టీ తన అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని విమర్శించారు. ఓవైపు రాష్ట్రంలోని 70 లక్షల అన్నదాతల జీవితాల్లో గుణాత్మక మార్పు తెచ్చేందుకు.. బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కానీ మరోవైపు కాంగ్రెస్ వ్యవసాయరంగంపై.. వ్యతిరేకతతో ఉచిత విద్యుత్ అనుచితమంటోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో హస్తం పార్టీ .. చంద్రబాబు కాంగ్రెస్ అని ప్రజలకు తెలపాలని పేర్కొన్నారు. కేవలం మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు.. తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు గొడ్డలి పెట్టని అన్నారు. దీనిపై అన్నదాతలు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా స్పందించాలని కేటీఆర్ కోరారు.

# బండితో గాంధీ పదవికి గండి..!

### ధీటుగా ఆత్మీయ సమావేశాలు, సమ్మేళనాలు

**గత నాలుగు దశాబ్దాలుగా స్థానికంగా శేరిలింగంపల్లిలో నివాసం ఉంటూ నిత్యం ప్రజల్లోకి మమేకం అవుతుండటం బండి రమేష్ కు అదనపు బలంగా ఉంది. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా కొన్నాళ్లపాటు వివిధ హోదాల్లో తన సేవలను పార్టీ వినియోగించుకుంది. దీన్ని తన రాజకీయ భవిష్యత్తుకు పునాదిగా మలుచుకొని తాజా రాజకీయాల వైపు అడుగులేస్తూ ప్రస్తుతం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తన భవితవ్యంపై ఎంతో ఆశతో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే రేసులో తానున్నానంటూ రాజకీయ ప్రచారానికి తెరలేపారు. ప్రస్తుత ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకు ధీటుగా ఆత్మీయ సమావేశాలు సమ్మేళనాలు నిర్వహిస్తూ నిత్యం ప్రజలలో ఉంటూ స్థానికుల నమ్మకం చురగొంటున్నారు.ఇప్పటికే ఆ పార్టీలో స్థానిక కార్పొరేటర్లు కూడా తనకే మద్దతుగా ఉన్నారని,ఈసారి బీఆర్ఎస్ టికెట్ తనకే వస్తుందని నమ్మకంగా ఉన్నారు బండి. అధిష్టాం ఎవరి పక్షనా నిలుస్తుందో మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది.**

మొదటిపేజీ తరువాయి

నమ్మకాన్ని బండి సొంతం చేసుకోవడం ఆయనకు కలిసివచ్చే అంశంగా కనిపిస్తోంది.అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీలో సీనియర్ హోదా తనకు ప్లస్ అవుతుందని బండి భావిస్తున్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లతో తనకున్న అనుబంధం కూడా ఎక్కువేనని,ఇప్పటికే పెద్దసారు టికెట్ ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు బండి రమేష్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు సైతం బండి రమేష్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ప్రకటిస్తున్నారు.పదవి లేకున్నా.. గత పదిహేను ఏళ్లుగా పార్టీకి నమ్మకంగా చేసిన సేవలు కూడా బండిని టికెట్ రేసులో ప్రాధాన్యత ఇచ్చేందుకు అధిష్టానం ఆలోచనగా ఉందని సమాచారం.ఇవన్నీ గమనిస్తే రాబోయే రోజుల్లో బండితో గాంధీకి పదవి గండం తప్పదని తెలుస్తుంది.2008లో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరి, ఆ తర్వాత శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి 2009లో అప్పటి కాంగ్రెస్ పార్టీపై అభ్యర్థి బిక్షపతి యాదవ్ పై పోటీ స్వల్ప మెజారిటీతో ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ దాదాపు 30వేల పైచిలుకు ఓట్లు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు.అప్పట్లోనే తనకు 30 వేల పైచిలుకు ఓట్లు సాధించడం సాధారణ విషయం కాదని బండి తరచూ చెబుతుంటారు.14 ఏండ్ల నుంచి ఇప్పటివరకు తాను ప్రజల్లోనే ఉన్నానని,ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టినట్లు బండి చెబుతున్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు గాంధీ కంటే తానే ఎక్కువగా అందుబాటులో ఉంటానని బండి బల్లగుద్ది చెబుతున్నారు. నియోజవర్గంలో గెలుపొందిన కార్పొరేటర్లలో తనకే అధికంగా మద్దతు ఉందని,ప్రజలు పార్టీ నేతల మద్దతున్న తానే పోటీకి తగిన అభ్యర్థినని బండి రమేష్ అంటున్నారు.

**గాంధీకి వ్యతిరేక గాలులు**

బండి రమేష్ రియల్ ఎస్టేట్ రంగంలో సక్సెస్ ఫుల్ గా రాణించి,ఆపై రాజకీయ రంగ ప్రవేశం చేశారు.కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితాన్ని ఆరంభించిన బండి రమేష్ ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరి అక్కడ సరైన గుర్తింపు దక్కకపోవడంతో ప్రజారాజ్యంలో చేరారు. అటుపై మారిన రాజకీయ సమీకరణాలు వివిధ అంశాలతో పాటు, తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో చిరంజీవి సమైక్యరాగం అందుకోవడంతో రాజకీయ సమీకరణలు మారాయి. ప్రజారాజ్యం పార్టీలోని ముఖ్య నాయకులు కార్యకర్తలతో చర్చి ఆ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరారు.అప్పటికీ గాంధీ టీఆర్ఎస్ పార్టీలో లేరు.ఈ లెక్క ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీలో గాంధీ కంటే బండి రమేష్ సీనియర్ నేతనే కాకుండా కీలక నేతగా ఎదిగారు.పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్ లతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.నియోజవర్గంలో బలమైన నేతగా బండికి మంచి పేరుంది.మరోవైపు గాంధీకి నియోజకవర్గంలో ఉద్యమకారులతో కలిసి ఉండాలని ఉద్యమకారులను పక్కన పెట్టడం, కేవలం తన అనుచరులకే ప్రాధాన్యత ఇస్తారని బహిరంగంగా విమర్శలు చేసిన సందర్భాలు ముఖ్యంగా షేర్ లింగంపల్లి నియోజకవర్గంలో సామాన్యుడికి తమ ఎమ్మెల్యే ఎవరో కూడా తెలియని పరిస్థితి ఉన్నట్లు తీవ్ర వ్యతిరేక గాలులు వీస్తున్నాయి. 9 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్నా ప్రజలతో మమేకం కాకపోవడం కూడా గాంధీకి వచ్చే ఎన్నికల్లో టికెట్టు దక్కిన ఓడిపోవడం ఖాయం అని పార్టీ వర్గాలే బాహాటంగా విమర్శిస్తున్నారు.



## ఘనంగా గ్రంథాలయ వారోత్సవ ముగింపు వేడుకలు

**చిట్యాలవిశాలభారతి:** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు స్టోరీ రీడింగ్ స్టోరీ టెల్లింగ్ డ్రాయింగ్ మరియు బాలికలకు మెహందీ పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు రిటైర్డ్ ఉద్యోగి నల్ల చంద్రయ్య హైదరాబాద్ వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులకు బహుమతులని అందజేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నర్సింగరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలోని సృజనాత్మకత మరియు చదువు పట్ల ఆసక్తి పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నం పుష్ప నరసింహ, ఉపాధ్యాయులు వి.వెంకట్రావు ఎం శ్రీనివాస్ కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





- ఎంపీపీ
- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి
- మున్సిపల్ చైర్మన్
- చిట్యాల వెలిమినేడులో జన ఆరోగ్య సమితి సమావేశం

**చిట్యాలవిశాలభారతి:** ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ కోలన్న సునీత వెంకటేష్ గౌడ్ అన్నారు. చిట్యాల,వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ కు సంబందించిన అభివృద్ధి, పేషంట్స్ వివరాలు,సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలని రక్తపరీక్షలు మందుల పంపిణీలో నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. అనంతరం మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ వైద్యులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సుంకరి దనమ్మ యాదగిరి, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రాంరెడ్డి, వెలిమినేడు సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, గుండ్రాంపల్లి సర్పంచ్ రత్నం పుష్ప నరసింహ, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, వెలిమినేడు ఎంపీటీసీ స్వరూపనరసింహ, పిట్టంపల్లి సర్పంచ్ వీసంబాబు, వైద్యాధికారులు డా.జి. కిరణ్ కుమార్, యు. నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళన సద్దుల సమావేశాన్ని విజయవంతం చేయాలి

**అశోక్**

**చిట్యాల విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 16న ఆదివారం ఉదయం 9:30 గంటలకు వేణుగోపాల స్వామి దేవాలయం గోపలాయపల్లి, నార్కట్ పల్లిలో నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సద్దుల సమావేశం నిర్వహిస్తున్నందున ఈ ఆత్మీయ సమ్మేళన సద్దుల సమావేశానికి బూతు అధ్యక్షులు, ఆపై స్థాయి ఉండే(సీనియర్ కార్యకర్తలు) అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బిజెపి కార్యకర్త బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్ ఒక ప్రకటనలో కోరారు.




## ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో సీట్లు లేవన్న ఇన్చార్జి టీచర్

**మాకు సీటు ఇప్పించండి అని వేడుకుంటున్న చిన్నారులు.**



**భద్రాచలం విశాలభారతి:** ఎటపాక మండలం మేడువాయి గ్రామంలో ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల నందు అదే గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి సంబంధించిన ఓ మహిళ ఇద్దరు పిల్లల్ని చేర్పించడం కోసం ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల స్కూలుకు వెళ్లగా అక్కడ ఉన్న ఇన్చార్జి టీచర్ మా పిల్లల్ని జాయిన్ చేసుకోండి అని విన్నవించగా అక్కడ టీచర్ దురుసుగా ప్రవర్తిస్తూ ఇక్కడ సీట్లు లేవుఏం లేవు ప్రైవేట్ స్కూల్ లో చేర్పించండి ఇక్కడ టీచర్స్ లేరు పిల్లలు ఎక్కువ మంది ఉన్నారు ఎటపాక లో ఉన్న ప్రైవేట్ స్కూల్లో చేర్పించండి అని ఆ టీచర్ చెప్పగా మేము కూలి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటా ఉన్నాం ప్రైవేట్ స్కూల్లో చదివించే స్తోమత మాకు లేదు మాకు మన ప్రభుత్వ పాఠశాలలో సీటివంటి అని బతిమిలాడగా ఎన్నిసార్లు చెప్పాలమ్మా ఇక్కడ సీట్లు లేవు ఏమి లేవు మేమే ఇంతమంది పిల్లలకు చదువు చెప్పలేక చచ్చిపోతా ఉన్నాం మీ గోల ఏంటి ఎల్లండి అంటూ పిల్లల ను తల్లిని బయటికి పొమ్మని గేట్లు వేసిందని పిల్లల ను చేర్పించాలని తీసుకువచ్చిన తల్లి ఆవేదన చెందారు ప్రభుత్వ పాఠశాలలో మాకు ఎందుకు సీటు ఇవ్వట్లేదు మీరు అని ఎంతగనం ప్రశ్నించిన బదులు చెప్పకపోగా ఎన్నిసార్లు చెప్పాలి మీకు వెళ్ళండి అంటూ ఆ టీచర్ చెప్పడం గొంతు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది గవర్నమెంట్ స్కూల్లో జాయిన్ చేసుకోకపోవడం ఏంటని పిల్లల తల్లి ప్రశ్నిస్తోంది నా పిల్లలకు మేడువాయి గ్రామంలో చదివించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ విషయాన్ని విశాల భారతి రిపోర్టర్ కు తన బాధను వ్యక్తపరచగా ఎంఈఓ ఫోన్ చేస్తే మీటింగ్లో ఉన్న తర్వాత మాట్లాడతానని ఫోన్ పెట్టడం జరిగింది. ఉన్నత అధికారులు పరిశీలించి ఆ ఇద్దరి పిల్లలకు స్కూల్లో చదివించే విధంగా చర్యలు తీసుకోవాలని మేటువైస్కూల్లో టీచర్స్ కొరతను భర్తీ చేయాలని ఆమె కోరారు.

## స్థానికంగా ఉండని వార్డెన్ల పైన చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ శాశంక కు వినతిపత్రం అందజేత**



**మహబూబాబాద్విశాల భారతి:** జిల్లాలో చాలా మంది వార్డెన్లు స్థానికంగా ఉండకుండా వరంగల్, ఖమ్మం పట్టణాలా నుండి వస్తూ పోతున్నారని, అలాంటి వారి పైన తక్షణమే విధుల నుండి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పట్ల మధు, కేలోత్ సాయి కుమార్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శాశంక్ కు వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వార్డెన్ల నిర్లక్ష్యం కారణంగా, విద్యార్థుల పైన పర్యవేక్షణ కరవు అయింది అన్నారు. అలాగే జిల్లాలో చాలా మంది వార్డెన్లు సమయ పాలన పాటించకుండా 2 రోజుల ఒకసారి వచ్చిపోతున్నారన్నారు. చాలా మంది వార్డెన్లు సంవత్సరాల తరబడి అదే హస్టల్లో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. జిల్లాలో కొంత మంది వార్డెన్లకు 2 హస్టల్లు అప్పగిస్తూ, శాఖ అధికారులు నిబంధనలు అతిక్రమిస్తున్నారన్నారు. గిరిజన శాఖలోని హస్టల్లలో అక్రమంగా డిప్యూటెషన్లు ఇస్తూ, అధికారులు కొమ్ముకాస్తున్నారని అన్నారు. సమయపాలన పాటించని వార్డెన్ల పైన తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ సింహాద్రి, నాయకులు ప్రవీణ్, నవీన్, మహేష్ పాల్గొన్నారు.





## 200గ్రాముల గంజాయి పట్టివేత

**పాలేరు- విశాలభారతి:** ఇన్నాళ్ళు పట్టణాలకే పరిమితమైన గంజాయి పొలిమేరలు దాటి గ్రామాల్లోకి పాకింది. కూలి నాలి చేస్తూ పిల్లల భవిష్యత్తు బాగుండాలని పై చదువులు చదివి ఎదగాలని కోరుకునే తల్లి తండ్రుల ఆశలకు యువత చెడు వ్యసనాలకు బానిసై వాళ్ల ఆశలకు నీరు గారు వస్తున్నారు. తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం వద్ద వాహనాల తనిఖీలో సోలిపురం గ్రామపంచాయతీ పిక్యా తండా కు చెందిన బానోత్ వంశీ అక్రమంగా ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న 200 గ్రాముల గంజాయి శనివారం తిరుమలాయపాలెం పోలీసు అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. అనంతరం ఎస్సై వరాల శ్రీనివాస్ మాట్లాడుతూ గంజాయి విక్రయాన్ని ఉక్కు పాదంతో అణిచివేస్తామని అన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు అవ్వద్దన్నారు. చదువుల్లో రానిచ్చి గ్రామాల్లోని భావితరాలకు ఆదర్శంగా నిలవాలని తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ఏఎస్ఐ రాఘవయ్య, కానిస్టేబుల్స్ వీరస్వామి, ఎల్ వెంకటేశ్వర్లు, ఉపేందర్ పాల్గొన్నారు.



## హర్షవర్ధన్ ని పరామర్శించిన వడ్త్య దేవేందర్ నాయక్

**దేవరకొండ విశాలభారతి:** నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగాల్ గ్రామానికి చెందిన యాద హర్షవర్ధన్ కొద్ది రోజుల క్రితం ఇంటి పైకప్పు నుంచి కిందపడి గాయాలకు గురయ్యారు. ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందించిన సమాచారం మేరకు దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య లతో దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ కలిసి హరిని పరామర్శించారు. అనంతరం ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అందిస్తున్న చికిత్స గురించి తెలుసుకొని ప్రత్యేక వైద్య విధానాల గురించి కుటుంబ సభ్యులకు తెలియపరిచారు. అవసరమైతే అధునాతన సాంకేతిక వైద్య విధానాల ద్వారా చికిత్స అందించి హరిని త్వరగా కోలుకునే విధంగా చూడాలని సంబంధిత వైద్యులను చరవాని ద్వార కోరారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన వంతుగా వైద్య పరీక్షల కోసం కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంలో ఆయనతో పాటు గౌడు శ్రీను, గోగికార్ సురేష్, యువజన నాయకులు రమేష్, రాకేష్, వంశీ తదితరులు ఉన్నారు.

## కమిషనరేట్ పరిధిలో 47 మంది ఎస్సైల బదిలీ




**నిజామాబాద్ బ్యూరో విశాలభారతి:** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పరిధిలో 47 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో బాసర జోన్ 2 పరిధిలోని నిజామాబాద్ అదిలాబాద్ నిర్మల్ జగిత్యాల జిల్లాల పరిధిలోని 91 మంది ఎస్సైలకు స్థానచలనం కల్పించారు. మల్టీ జోన్1 పరిధిలోని నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో మూడేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న ఎస్సైలతో పాటు స్థానిక ఎస్సైలను కూడా బదిలీ చేశారు. నిజామాబాద్ జిల్లా ఎస్సైలను అదిలాబాద్, నిర్మల్, జగిత్యాల జిల్లాలకు బదిలీ చేశారు. అదిలాబాద్ జగిత్యాల్ నిర్మల్ జిల్లాలకు చెందిన వారిని నిజామాబాద్ కు బదిలీ చేశారు. వారికి ఎలాంటి పోస్టింగులు ఇవ్వలేదు. ముందస్తు ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీలో నిజామాబాద్ జిల్లాలోని 90 శాతం పోలీస్ స్టేషన్లు ఖాళీ అయ్యాయి. వీఅర్, ట్రాఫిక్, సీసీఎస్, స్పెషల్ బ్రాంచ్, అటాచ్డ్ లాంటి పోస్టుల్లో ఉన్న వారందరిని బదిలీ చేశారు. ముందస్తు ఎన్నికల నేపథ్యంలో జిల్లా నుంచి కదలకుండా ఉండేందుకు ప్రధానంగా ఆదాయం వచ్చే పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న ఎస్సైలు ఎస్.హెచ్.వో పోస్టులను కలిగిన వారు జోన్ పరిధిలోని బదిలీపై వెళ్లే స్థానాల్లో ఎమ్మెల్యేల ద్వారా చెప్పించుకునే ప్రయత్నం చేశారు. పరస్పర అంగీకారంతోసహకరించుకోవాలని లోకల్ ఎమ్మెల్యేలు ఆదిలాబాద్ నిర్మల్ జగిత్యాల జిల్లాల ఎమ్మెల్యేలతో పోస్టింగ్స్ ఇప్పించుకునేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. శనివారం ఎలాంటి పోస్టింగ్స్ ఇవ్వకపోయినా ఎమ్మెల్యేల సిఫారసు ఆధారంగా పోస్టింగ్స్ ఇవ్వడం మాత్రం ఖాయంగా కనిపిస్తుంది.



## గ్రామపంచాయతీ సమ్మెకు మద్దతు తెలిపిన బిఎస్పి

చిట్యాలవిశాలభారతి: గ్రామాలో ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న పంచాయతీ కార్మికుల 10 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ఏమాత్రం స్పందించ కుం డా వివక్ష పాటించడం బాధాకరమని చిట్యాల బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు గ్యార శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల్లో అత్యధికంగా బహుజనులే ఉన్నారని ఎక్కువ చదువుకొని వారు అమాయకులు వెనుకబడిన తరగతి వాళ్లు ఉన్నారనే వివక్ష కొనసాగిస్తున్నారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాలు పరిశుభ్రత పిలుపునందుకొని కార్మికులు చిత్తశుద్ధితో రాత్రింబగలు ప్రాణాలను పనంగా పెట్టి పనులు చేశారని గుర్తు చేశారు. పర్మనెంట్ చేస్తామన్న హామీ ముఖ్యమంత్రి ఎందుకు అమలుపరచలేదని బహుజన తెలంగాణ మన అందరి తెలంగాణ నినాదంతో పనిచేస్తున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ అధికారంలోకి రాగానే గ్రామపంచాయతీ సిబ్బంది మున్సిపాలిటీ సిబ్బందిని పర్మనెంట్ చేసి, ఉచిత వైద్యం అందిస్తామన్నార ని తెలిపారు. కుమారి మాయావతి ఉత్తర ప్రదేశ్ లో మొట్టమొదటిసారి 1995లో ముఖ్యమంత్రి గా మొదటి సంతకం గ్రామపంచాయతీ కార్మికుల పర్మిట్ కోసం సంతకం చేసిన ఘనత బిఎస్పి పార్టీదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి జిట్ట నరసింహారాజ్, పెద్దకాపర్తి బూత్ అధ్యక్షులు మాచర్ల యాదగిరి, శివనేనిగూడెం అధ్యక్షులు రుద్రవరం కుమార్ అరుణ్ కుమార్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# కొత్త గ్రామ పంచాయతీ నిర్మాణాలు వేగంగా పూర్తి కావాలి

- అధికారులతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వీడియో కాన్ఫరెన్స్



**తెలంగాణ బ్యూరోవిశాల భారతి:** కొత్త గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తి కావాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులకు స్పష్టం చేశారు. అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీపీఓలు, డీఆర్డీఓలతో మంత్రి సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హరితహారంలో లక్ష్యాలకు అనుగుణంగా గ్రామాల్లో మొక్కలు విరివిగా నాటాలని సూచించారు. దశాబ్ది సంపద వనాలు, హార్టికల్చర్ ప్లాంటేషన్ల పనులలో వేగం పెంచాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు క్షేత్ర పర్యటనలు చేసి, కింది స్థాయి అధికారులు, ఉద్యోగులను అప్రమత్తం చేయాలని అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వం అన్ని గ్రామాలను కడిగిన ముత్యంలా చేశారన్న దయాకర్ రావు.. నూతనంగా నిర్మిస్తున్న 3,622 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. హరితహారంలో భాగంగా పంచాయతీరాజ్ శాఖకు 6కోట్ల 70 లక్షల మొక్కలు నాటే లక్ష్యం ఇవ్వగా, ఇప్పటి వరకు 2కోట్ల 25 లక్షల మొక్కలు నాటినట్లు మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. మిగతా మొక్కలను కూడా త్వరగా నాటాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ భూముల్లో దశాబ్ది సంపద వనాలు ఏర్పాటు చేయాలని, హార్టికల్చర్ ప్లాంటేషన్ను 50 వేల చోట్ల చేయాలన్న లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

**పర్యాటక రంగంలో తెలంగాణ అగ్రస్థానం:** అంతకు ముందు హైదరాబాద్లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ అధ్వర్యంలో దివ్యాంగుల శిక్షణా కార్యక్రమాన్ని ఎర్రబెల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రాష్ట్ర ఆతిథ్యం కోసం ఇతర దేశాల పౌరులు పోటీపడే పరిస్థితికి వచ్చిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పర్యాటక శాఖల నేతృత్వంలో నిథమ్ అధ్వర్యంలో దివ్యాంగుల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశంలోనే పర్యాటక రంగంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అన్ని వసతులు సమకూరుస్తున్నారని తెలిపారు.



## సత్తయ్య కి నివాళులర్పించిన దైద రవీందర్

**నకిరేకల్ విశాలభారతి:** నకిరేకల్ మండలం చందుపట్ల మాజీ సర్పంచ్ పుట్ట సత్తయ్య గౌడ్ మృతి చెందటంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ దైద రవీందర్ సత్తయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రవీందర్ వెంట కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, యం.డి యూసుఫ్, చాణక్య , పందిరి సతీష్ , సందీప్ , నాగరాజు తదితరులు ఉన్నారు.



## ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్

- మరొకరు మాట్లాడే హక్కు లేదు
- బీఆర్ఎస్ వచ్చాక ఆస్తులు లేని ఎమ్మెల్యేలు కూడా భారీ ఎత్తున సంపాదించుకున్నారు
- సీఎల్పీ నేత బట్టి విక్రమార్క

**తెలంగాణ బ్యూరోవిశాల భారతి:** ప్రజల అవసరాలే కాంగ్రెస్ పార్టీ అజెండా అని సీఎల్పీ నేత బట్టి విక్రమార్క వెల్లడించారు. ఉచిత విద్యుత్తు కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అన్న భట్టి.. మరొకరికి దీనిపై మాట్లాడే హక్కులేదని స్పష్టం చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని తెలంగాణ రాష్ట్రానికి 53 శాతానికి పైగా విద్యుత్ కేటాయింపు జరిగిందని వివరించారు. పీపుల్స్ మార్చ్ పేరుతో 109 రోజులపాటు 1364 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసిన బట్టి విక్రమార్క ఇవాళ తన అనుభవాలను మీడియాతో పంచుకున్నారు. మార్చి 16వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో మొదలైన తన పాదయాత్ర జులై 2న ఖమ్మంలో ముగిసిందని తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ ఆదేశాలతో నిర్వహించిన పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలను కలుసుకునే అవకాశం తనకు కలిగిందని పేర్కొన్నారు. అడుగడుగునా ప్రజలు తమ ఇబ్బందులను తనకు తెలియజేశారని వివరించారు. రాష్ట్రంలో పేదలకు, ధనికులకు మధ్య భారీ వ్యత్యాసం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ అంతరాన్ని తగ్గించేందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కృషి చేసిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అది జరగడం లేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి ఆస్తులు లేని ఎమ్మెల్యేలు కూడా భారీ ఎత్తున సంపాదించుకున్నారని.. ఫాంహౌస్లు నిర్మించుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పంటలకు అందుతున్న సాగునీరంతా కూడా కాంగ్రెస్ హయంలో నిర్మించిన ప్రాజెక్టుల నుంచేనని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వ హయంలో నిర్మించిన ఏ ఒక్క ప్రాజెక్టు నుంచి చుక్క నీరు కూడా అందడం లేదని ఆరోపించారు. దాదాపు 52 నిమిషాల పాటు తన పాదయాత్ర అనుభవాలను మీడియాకు వివరించిన బట్టి విక్రమార్క.. సింగరేణి రాష్ట్ర ప్రభుత్వ ఆస్తి అని వెల్లడించారు. దానిని ప్రైవేట్ పరం కాకుండా కాంగ్రెస్ పార్టీ చూస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎవరన్నది ఇప్పుడు అప్రస్తుతమని.. ఇందిరమ్మ పాలన తీసుకురావడమే తమ ఏజెండగా భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యచరణను వివరించారు. ప్రాజెక్టులను సందర్శించి అక్కడ సెల్ఫీలు తీసుకుంటామని.. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల వివరాలు, ఖర్చు, ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తామని వెల్లడించారు.



## ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

- **మనిషికి కావలసిన విద్య, ఆరోగ్యం పట్ల ట్రస్టు సేవలు ముందంజలో ఉంటాయి**
- **రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లివిశాలభారతి:** సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలో ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ సమక్షంలో స్థానిక నాయకులతో కలిసి పాఠశాలలో చదువుకునే విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ ను శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం ఆరోగ్యం ,విద్యపై దృష్టి పెట్టి సేవలు అందిస్తున్నామని తెలియజేశారు.నియోజవర్గలో ని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు, కూలీలకు,ప్రజలకు మా ట్రస్టు సేవలు అందిస్తున్నామన్నారు. ఇందులో మీరందరూ కూడా ఈ సేవలు ఉపయోగించుకొని బాగా చదువుకొని ఉన్నత పదవులు పొందాలని విద్యార్థులకు సూచించారు.
ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా చదువు ఉండాలని విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలని సూచిస్తూ పాఠశాలలో తరగతి గదులు,టాయిలెట్స్,మంచినీటి వసతులు బాగా ఉన్నప్పుడే విద్యార్థులు మంచిగా చదువుకొని ఉత్తీర్ణులవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమ్మెట ప్రసాద్,వినోద్ రావు, నాగుల్ గౌడ్,మాణిక్ రావు, డిఎస్ ఆర్ కే ప్రసాద్,సురేష్, లక్ష్మణ్,విజయేందర్,పవన్ యాదవ్,నరసింహ రాజు, రాజేష్ గౌడ్,రామకృష్ణారెడ్డి, రాధాకృష్ణ యాదవ్,అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- **గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం**
- **శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి**

**గరిడేపల్లి విశాలభారతి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఎక్కువ నిధులు కేటాయిస్తూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతుందని హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపుడి సైదిరెడ్డి అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రం లోని తుమ్మాయిగడ్డ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న ప్రహరీ గోడ శంకుస్థాపన పనులకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక గురుకుల పాఠశాలలను పెంచామని, ప్రతి నియోజక వర్గానికి ఒక బిసి వెల్ఫేర్, మైనార్టీ పాఠశాలలను స్థాపించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని అన్నారు. దీంతో ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులే పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటుతూ జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు.సీఎం కెసిఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి పథకంలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిర్మిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో డైనింగ్ హాల్, మూత్రశాలల నిర్మాణం, ప్రహరీ గోడ, ఆట స్థలాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పాఠశాలలోని విద్యార్థులతో ముచ్చటించి ,మన ఊరు మన బడి పథకంలో భాగంగా 10 లక్షల నిధులతో నిర్మించ తలపెట్టిన ప్రహరీ గోడ కి శంకుస్థాపన చేశారు. అనంతరం అదే పాఠశాలలో పని చేస్తూ ఇటీవల మరణించిన బుడిగె వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ ,జడ్పీటీసీ పోరెడ్డి శైలజ రవీందర్ రెడ్డి , గ్రామ సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ కడియం స్వప్న వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ సైదాబీ రాజ్ మొహమ్మద్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెండెం వీరయ్య, స్కూల్ చైర్మన్ గొడుగు స్వాతి , మండల విద్యాధికారి చత్రు నాయక్ , ఎఈ ప్రదీప్,వార్డుసభ్యులు,ప్రజాప్రతినిధులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి

**మహబూబాబాద్ విశాలభారతి:**మహబూబాబాద్ జిల్లా కురవి ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ వర్కర్ల సమ్మెకు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కాజా శనివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రావు, మోతిలేని సీతారామయ్య, బత్తుల వెంకన్న, సారయ్య, పాల్గొన్నారు.





## తెలంగాణ యూనివర్సిటీ నూతన విద్య కోర్సు

**యూనివర్సిటీ ఇన్చార్జ్ వైస్ ఛాన్సర్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ సమక్షంలో ఒప్పందం.**

**నిజామాబాద్ బ్యూరోవిశాలభారతి:** రిటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, స్కిల్ డెవలప్మెంట్ ఇన్షిటీవ్స్ ఇన్ రియల్ సెక్టార్ అనే కోర్సును తెలంగాణ యూనివర్సిటీలో వాటి పరిధిలో ఉన్న కళాశాలలో నూతనంగా ప్రవేశ పెట్టబోతున్నట్లు తెలంగాణ యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రిటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తెలంగాణ యూనివర్సిటీల మధ్య ఒప్పందం కుదిరింది. రిటైరర్స్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తెలంగాణ యూనివర్సిటీ రిజిస్టర్ యాదగిరి ఒకరినొకరు ఒప్పంద పత్రాలపై సంతకం చేసి మార్చుకున్నారు. శనివారం హైదరాబాదులోని కాలేజ్ మెంట్ కమిషనర్ ఆఫీస్ రూసా భవన్ లో జరిగిన సమావేశంలో ఈ ఒప్పందం జరిగినట్లు తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ తెలిపారు. ఈ కొత్త కోర్సును తెలంగాణ యూనివర్సిటీ డిగ్రీ కాలేజీ లతోపాటు, యూనివర్సిటీ పరిధిలో కామారెడ్డి జిల్లాలో ఉన్న ఎస్ ఆర్ కె,ఆర్ కె, కాలేజీ లతోపాటు నిజామాబాద్ జిల్లా పరిధిలో ఉన్న ఎస్ఎస్ ఆర్,విజేత నరేంద్ర డిగ్రీ కళాశాలలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

**తెలంగాణ యూనివర్సిటీ ఇన్చార్జ్ వైస్ చార్జర్ కలిసిన రిజిస్టర్**

ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణను ఉన్నత విద్యా మండలి చైర్మన్ రిక్క లింబాద్రి, తో పాటు తెలంగాణ యూనివర్సిటీ రిజిస్టర్ లింబాద్రిలు హైదరాబాదులోని కాలేజ్ మెంట్ కమిషనర్ ఆఫ్ రూసభవన్ లో మర్యాదపూర్వ కలిసి పుష్పగుచ్చని అందించారు. యూనివర్సిటీ కి నూతనంగా ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ బాధ్యత చేపట్టినందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.



## హెచ్.సీ.యూ విద్యార్థికి అరుదైన అవకాశం

**శేరిలింగంపల్లివిశాలభారతి:** అంతర్జాతీయ సదస్సులో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి పాల్గొన్నాడు. హెచ్సీయూలోని సోషియాలజీ విభాగంలో ఏం.ఏ రెండవ సంవత్సరం చదువుతున్నపి. నిఖిల్ కుమార్, ఆస్ట్రేలియాలోని మేల్బార్నులో ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ సోషియాలజీ (జూన్ 25 జూలై 1) సదస్సులో పాల్గొని డిజిటల్ ఎలినేషన్ ఆఫ్ దళిత్స్ డ్యూరింగ్ ద పాండమిక్ అనే అంశంపై పత్ర సమర్పణ చేశాడు. అంతేకాకుండా ఇటీవల జరిగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా పార్లమెంట్లో పూలమాలలు వేసి నివాళులు అర్పించేందుకు హైదరాబాద్ విశ్వవిద్యాలయం తరపున ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రొఫెసర్లు , తోటి విద్యార్థి మిత్రులు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.



## కార్మికుల బతుకులను భారంగా మార్చుతున్న మోడీ

- **బడా కార్పోరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెడుతున్న బీజేపీ ప్రభుత్వం**
- **ఐఎఫ్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్...**

**నల్గొండ విశాలభారతి:** బడుగు జీవుల, అసంఘటిత రంగ కార్మికుల బతుకులను భారంగా ఆర్ ఎస్ ఎస్, బీ జే పీ మోడీ ప్రభుత్వమని ఐఎఫ్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు. శనివారం నల్గొండ పట్టణం లోని శ్రామిక భవన్ (సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయం) లో ఐ ఎఫ్ టి యు నల్గొండ జిల్లా కమిటీ సమావేశం, జిల్లా అధ్యక్షుడు బొంగరాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు.
ఈ సమావేశానికి హాజరైన ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్ మాట్లాడుతూ,దేశంలో ముప్పై అయిదు కోట్లకు పైగా ఉన్న అసంఘటిత కార్మికుల జీవనోపాధి రోజురోజుకు కడుదయనీయంగా మారుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నడూ లేని విధంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలు,నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతున్న కేంద్ర ప్రభుత్వం,కార్మికుల కూలీ రేట్లు,వేతనాలను పెంచడంలో అశ్రద్ధగా, మొండిగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు.కేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రతిఘటనగా,జూలై,ఆగస్టు నెలలో పెద్ద ఎత్తున అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రచార కేంపైన్ నిర్వహిస్తుందని,అందులో భాగంగానే జూలై 20 న,హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని, క్విట్ ఇండియా కు పిలుపునిచ్చిన ఆగస్టు 9 నాడు హైదరాబాద్ సిటీలో, అన్ని జిల్లా కలెక్టరేట్ ల ముందు మహా ధర్నాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలలో అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు బొంగరాల నర్సింహ, ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్,జిల్లా నాయకులు కత్తుల చంద్రశేఖర్, దాసరి నర్సింహ, రావుల వీరేశ్,జానీ,అశోక్ పాషా,స్వామి,ముత్తు,ఎం.డి జానీ,రవి,తదితరులు పాల్గొన్నారు.




## నులిపురుగుల నిర్మూలనపై నిర్లక్ష్యం తగదు

**మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక**

**మహబూబాబాద్విశాల భారతి:** నులిపురుగుల నిర్మూలనపై నిర్లక్ష్యం తగదని 19 ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా మాత్రలు వేయాల్సిందేనని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 15వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం లో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 22వ తేదీ వరకు చేపడుతున్న కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

## మానవత్వం చాటుకున్న ఎస్.ఐ రమాదేవి



**మహబూబాబాద్విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా సిరోల్ మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న కొద్ది రోజులకే మానవత్వం చాటిన ఎస్సై రమాదేవి, మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో మతిస్థిమితం లేని వ్యక్తి మరిపెడ రహదారి పై తిరుగుతుండగా గమనించి, తన వాహనం అపి అతని వివరాలు తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి అతని స్వగ్రామం భీమవరం వెళ్ళడానికి ఆర్థిక సహాయం అందించిన అనంతరం వారి వాహనంలో బస్సుస్టాండ్ లో దించి మానవత్వం చాటుకున్నారు.




## కేసీఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి

**ఎమ్మెల్యే రెడ్యానాయక్**

మహబూబాబాద్ విశాలభారతి: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డి.ఎస్. రెడ్యానాయక్ అన్నారు.గ్రామగ్రామాన పలు అభివృద్ధి శంఖుస్థాపన యాత్రలో భాగంగా శనివారం కురవి మండలంలోని గుండ్రాతి మడుగులోని శ్రీ ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేకపూజలు చేసి పెద్ద ఎత్తున కోలాటాల నృత్యాలు ఆటపాటలతో కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు స్వాగతం పలికారు. తదినంతరం పెద్దతండా, బంగారి గూడెం,చౌళ్ల తండాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రెడ్యా మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో గడప గడపకు సంక్షేమాలు అందుతున్నాయని, రాష్ట్రంలో ఎక్కడలేని విదంగా డోర్నకల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామ తండాలకు తార్ రోడ్లు వేసిన ఘనత ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తమకే ఓటు చేసి ఆదరించాలని రెడ్యా ప్రజలను కోరారు.పెద్దతండలోని పోడు భూములకు పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ పద్మావతి రవినాయక్, జిల్లా నాయకులు పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, రాష్ట్ర యూత్ నాయకులు గుగులోత్ రవినాయక్, సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ భరద్వాజ్ రెడ్డి, మాజీ ఎం.పీ.పీ రామచంద్రయ్య, మాజీ చైర్మన్ రాజు నాయక్, కోఆప్షన్ మెంబర్ యకుబి, పెద్దతండ ఎంపీటీసీ జ్యోతి, సీరోల్ మండల నాయకులు భోజు, తోట రమేష్, పెద్ది వెంకన్న, యూత్ నాయకులు బాణోత్ రమేష్ (యూత్ అధ్యక్షుడు), బాణోత్ రాము(ఎస్టీ సెల్), శ్రీశైలం (బిసి సెల్), మాలోత్ సూర్య నాయక్(సోషల్ మీడియా), గణేష్, పేర్ల గణేష్, కన్నెగంటి వెంకట్ రమణ,అల్లూరి వాసరాజు, పెద్దతండ గ్రామ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, బీ.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో కరెంటు ఇవ్వలేని పరిస్థితిలో ఉంది



**కౌన్సిలర్ ఉషారాణి**

**గండిపేట్ విశాలభారతి:**తెలంగాణ రాష్ట్రంలో కరెంటు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారని నార్సింగి మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ కె.ఉషారాణి అన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం వచ్చాక మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రతి ఇంటికి నిరంతరాయంగా 24 గంటల కరెంటు సరఫరా చేయాలని నిర్ణయించారు. కానీ మన రాష్ట్రంలో కరెంటు వచ్చే... కరెంటు పోయే అన్నట్టుగా మన రాష్ట్ర సర్కారు పరిస్థితి నెలకొందన్నారు. రాత్రి ఉంటే.,. పగలు ఉండదు, పగలు ఉంటే రాత్రి ఉండదు, ప్రతిరోజు గంటలకొద్దీ విద్యుత్ కోతలు ప్రజలు ఎదుర్కొంటున్నారు. నిరుపేద ప్రజలు ఉదయం పిల్లలు స్కూల్ పోయేముందు కరెంటు తీసేస్తున్నారు . వృద్ధులు, చిన్నపిల్లలు, ఇండ్లలో కరెంటు లేకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నారు ఏదో ఒక సమయంలో విద్యుత్ కోతలు. నిమిషం కూడా కరెంటు కోత లేకుండా చూస్తామని చెప్పుకునే ప్రభుత్వం గంటల తరబడి కరెంటు తీసేస్తున్నారు.జిరాక్స్ సెంటర్లు ,వడ్రంగి ,ఫోటో స్టూడియో వారికి కరెంటు కష్టాలు ఎక్కువయ్యాయి. ఇండ్లలో టీవీలు, ఫ్యాన్లు, కూలర్లు కంప్యూటర్లు ఆగిపోతున్నాయని అన్నారు. ఇతర రాష్ట్రాలకు కూడా తెలంగాణ నుండి కరెంట్ ఇచ్చే స్థాయికి తీసుకువచ్చామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్. తెలంగాణ రాష్ట్రంలో కరెంటు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారు. నార్సింగి మున్సిపాలిటీలో గంటల తరబడి కరెంటు తీసేసి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆమె కోరారు అలా కాకుండా సమస్య మరింత జటిలమవుతే విద్యుత్ సబ్స్టేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తానని చెప్పారు.

## అద్దంకి రహదారిపై ప్రమాదం యువకుడు మృతి




**నార్కట్ పల్లివిశాలభారతి:** నార్కట్పల్లి అద్దంకి రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందడం జరిగింది. హైదరాబాద్ కెపిహెచ్బి కాలనీకి చెందిన మధు కిరణ్, కరీంనగర్ కి చెందిన గుంటి మనోజులు ఇద్దరూ మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో బీటెక్ చదువుతున్నారు. శనివారం రోజు ఇద్దరూ కలిసి AP24 S 7405 గల వాహనంపై నార్కట్పల్లి నుండి మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైపు వెళుతుండగా మార్గమధ్యంలో వెనక నుండి DD 03K 9740 నంబర్ గల కంటైనర్ బైకును ఢీకొట్టడంతో రోడ్డుమీద పడిపోయారు. కంటైనర్ మధు కిరణ్ పొట్ట పైనుండి వెళ్లడంతో అవయవాలు బయటికి వచ్చి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మనోజ్ కి రెండు కాళ్ళకి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి. సైదాబాబు ఒక ప్రకటనలో తెలిపారు.



# ఐటీసీ భూ సేకరణ చట్ట విరుద్ధం

- ప్రజా అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని ఐటిసి
- కాలుష్య నియంత్రణ మండలి ఐటీసీకి వత్తాసు
- ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం దారుణం: ముద్ద పిచ్చయ్య

**భద్రాచలం విశాలభారతి:** దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్ద పిచ్చయ్య బూర్గం పాడులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలి. ఐ టి సి పి ఎస్ పి డి ఎనిమిదవ యూనిట్ ఏర్పాటు చేయుటకు కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన ప్రజా అభిప్రాయ సేకరణ చట్ట విరుద్ధమని అన్నారు. సారపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో జరగవలసిన ప్రజాభిప్రాయ సేకరణ ఐ టి సి కంపీని పరిధిలో పెట్టడం సమంజసం కాదనీ. అందులోనూ పెసా గ్రామసభ నిర్వహించకుండా ప్రజా అభిప్రాయ సేకరణ ఏవిధంగా సేకరిస్తారు అని ప్రశ్నించారు. కంపెనీకి అనుకూలంగా ఉన్న వారితో మాట్లాడిస్తే సరిపోతుందా? అదేవిధంగా ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చేందుకు సిద్ధపడిన బీఎస్పీ నాయకులను, మాజీ సర్పంచ్ చందు నాయక్ ను అరెస్టు చేయడం దారుణం దీనిని దళిత సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తోందనీ అదేవిధంగా ఏడో యూనిట్ ప్రారంభించే ముందు కాలుష్య నియంత్రణ మండలి 2011 వ సంవత్సరంలో కాన్సెంటు ఎస్టాబ్లిష్మెంట్ ఆర్డర్లో 16 నిబంధన ప్రకారం కంపెనీ 289 ఎకరాల గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాలని, చెయ్యకపోతే నిబంధన 25 ప్రకారం ఏడో యూనిట్ ను రద్దు చేస్తామని చెప్పడం జరిగింది. అదేవిధంగా కాన్సెంట్ అథారిటీ ఆథరైజేషన్ ఆర్డర్ ప్రకారం 2013 సంవత్సరంలో నిబంధన 14 ప్రకారం 289 ఎకరాల గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కాలుష్య నియంత్రణ మండలి చెప్పటం జరిగింది. ఏడో యూనిట్ కు సంబంధించి కాలుష్య నియంత్రణ మండలి విధించిన నిబంధనలు ఎక్కడా కూడా ఐటీసీ కంపెనీ పాటించలేదు, 289 ఎకరాలు గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయలేదు. అదేవిధంగా కాలుష్య నియంత్రణ మండలి అప్పిలేట్ అథారిటీ ఐటీసీ కంపెనీ నియమ నిబంధనలు పాటించకుండా, గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయకుండా వాయు కాలుష్యం, నీటి కాలుష్యానికి కారణమైంది, కాబట్టి తక్షణమే కంపెనీ మూసివేయాలని జడ్జిమెంట్ ఇవ్వటం జరిగింది. ఏడవ యూనిట్ విషయంలో అన్ని నిబంధనలు ఉల్లంగించినా కాని ఇప్పటికీ కూడా కాలుష్య నియంత్రణ మండలి ఐటీసీ కంపెనీకి వత్తాసు పలకడం చాలా దారుణం. 2011 వ సంవత్సరంలో స్వయంగా ఐటిసి కంపెనీ వారే ఏడవ యూనిట్ విషయంలో ఎన్విరాన్మెంటు ఇంపాక్ట్ అసెస్మెంట్ నివేదిక ప్రకారం కంపెనీ లోపట 50 మీటర్ నుంచి 100 మీటర్లు గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేస్తామని వాగ్దానం ఇవ్వడం జరిగింది. అది కూడా ఇప్పటివరకు ఐటీసీ కంపెనీ నెరవేర్చలేదు. అదేవిధంగా ఐటీసీ కంపెనీ లోపల 125 ఎకరాలు బయట 165 ఎకరాల గ్రీన్ బెల్ట్ ను ఏర్పాటు చేస్తామని కాలుష్య నియంత్రణ మండలికి తెలపడం జరిగింది. కానీ ఇంతవరకు ఒక్క ఎకరంలో కూడా గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయలేదు. అన్ని విధాలుగా ఐటిసి కంపెనీ ఏడవ యూనిట్ విషయంలో అన్ని రకాలుగా ఉల్లంఘనకు పాల్పడింది, అలాంటప్పుడు ఎనిమిదో యునిట్ కు ఏ విధంగా ఏర్పాటు చేస్తారు, ఎనిమిదో యూనిట్ ప్రారంభించాలని కాలుష్య నియంత్రణ మండలి ఏ విధంగా ప్రజాభిప్రాయన సేకరణ చేస్తుందని అన్నారు.ఐటీసీ కంపెనీ కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో ఏవిధంగా కాలుష్యం జరుగుతుందో కాలుష్య నియంత్రణ మండలికి కనపడటం లేదా? ఐటీసీ కంపెనీ వలన కాలుష్యం వలన అన్ని కులాల వాళ్ళు ప్రభావితం అవుతుంటే, ఐటీసీ కంపెనీ ఫలాలు మాత్రం మూడు కులాలే అనుభవిస్తున్నాయి. ఇది ఎంతవరకు సమంజసం అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ఐటిసి కంపెనీకి ఉంది. అదేవిధంగా నిన్న జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో ప్రభుత్వ అధికారిగా వచ్చిన జాయింట్ కలెక్టర్ గారు ఒక ప్రభుత్వ అధికారిగా వ్యవహరించకుండా ప్రైవేట్ కంపెనీకి వత్తాసు పలుకుతూ, ప్రైవేటు కంపెనీ యొక్క సేవా కార్యక్రమలను పొగడటం ఎంతవరకు సమంజసం. కంపెనీల చట్టాల ప్రకారం కంపెనీలు సేవా కార్యక్రమాలు చేయాల్సిన బాధ్యత కంపెనీలకు ఉంటుంది. అటువంటి ప్రత్యేకంగా ఒక ప్రభుత్వ అధికారి ఒక ప్రైవేటు కంపెనీ పొగడటం ఇది చట్ట విరుద్ధం. తక్షణం కలెక్టర్ గారు స్పందించి జాయింట్ కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలి. ఏడవ యునిట్ విషయంలో అన్ని రకాలుగా ఐటిసి కంపెనీ ఉల్లంఘనకు పాల్పడింది కాబట్టి ఎనిమిదవ యూనిట్ పెట్టడానికి అర్హత లేదు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎనిమిదో యూనిట్ కి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణను రద్దుచేసి, ఐటీసీ కంపెనీ పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. ఐ టి సి కంపెనీ పై అధికారులు చర్యలు తీసుకోకపోతే దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో న్యాయపోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాం.ఈ సమావేశంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి కొలకపోగు ధర్మరాజు, దళిత సంక్షేమ సంఘం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంటే కేశవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎస్ విధానం రద్దు చేయాలి

- టీఎస్సిపిఎస్ఈయూ మండల అధ్యక్షులు సతీష్
- సంకల్ప రధయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**నడిగూడెంవిశాలభారతి:** మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాల లో సీపీఎస్ విధానం రద్దు చేయాలనే నినాదం తో ఈ నెల 16 నుండి జరిగే 33 జిల్లాల సంకల్ప రథయాత్ర (బస్సుయాత్ర) పోస్టర్ ను టీఎస్సిపిఎస్ఈయూ మండల అధ్యక్షులు రామినేని సతీష్ , ప్రధానోపాధ్యాయులు ఇమామ్ సాహెబ్ లు ఆవిష్కరించారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ యాత్ర హైద్రాబాద్ నుండి ప్రారంభమై సూర్యాపేట జిల్లాకు ఈ నెల 18 చేరుకుంటుందని ఈ యాత్ర లో ప్రభుత్వ ఉద్యోగులు హాజరై ఈ కార్యక్రమం ని విజయవంతం చేయాలి అని కోరారు. టీఎస్యూటీఎఫ్ మండల అధ్యక్షులు సైదా నాయక్,ప్రధాన కార్యదర్శి తోడేటి బాబు, ఉపాధ్యాయులు జూలకంటి సత్యనారాయణ రెడ్డి, అజ్మతుల్లా, వెంకట్, పద్మ, బి.నాగమణి లు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**జడ్పీ చైర్మన్ కు వినతి**

**మోతెవిశాలభారతి:** గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం జడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక కు వినతి పత్రం అందజేశారు రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా సమ్మె చేస్తున్న కార్మికులు పదవరోజు నిరసన దీక్ష చేస్తున్న సందర్భంగా అటుగా వస్తున్న చైర్మన్ కు కార్మికుల సమస్యలు పై స్పందించి న్యాయం చేయాలని కోరారు అనంతరం గ్రామ పంచాయితీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర మాట్లాడుతూ కార్మికులకు 19500 రూపాయలు వేతనాలు ఇవ్వాలని కేటగిరీ వైజ్ గా జీతాలు ఇవ్వాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాద బీమా 50లక్షలు ఇవ్వాలని, అందరికి గుర్తింపు కార్డ్స్ ఇవ్వాలని,సవంత్సరానికి రెండు జతల బట్టలు చెప్పులు కొబ్బరి నూనే ఇవ్వాలని రాజకీయ వేధింపులు ఆపాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చారని తెలియజేశారు. ఇతర ఉద్యోగులకు జీతాలు పెంచి కంటి తుడుపు 1000 ఇస్తామని చెప్పటం అన్యాయం అన్నారు రాష్ట్రం లో అందరికంటే ఎక్కువగా సమయ పాలన లేకుండా పని చేసేది గ్రామ పంచాయితీ కార్మికులేనని అందరూ పేదలు దళిత గిరిజన పేద లేనని వారితో కష్టం చేయించుకొని ఆరోగ్యకరమైన గ్రామాలను నిర్మిస్తున్న సపాయి కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదని మల్టీ పర్పస్ విధానం వల్ల అనేక మంది గ్రామ పంచాయితీ కార్మికులు చనిపోతున్నారని వెంటనే రద్దు చేయాలని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు నాగమణి స్కైలాబ్ తిరుపతయ్య గురువయ్య వెంకన్న వీరయ్య తదితులున్నారు.

# ఘనంగా బండి రమేష్ జన్మదిన వేడుకలు

- రమేష్ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు
- రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానాలు,బ్లడ్ డొనేషన్ క్యాంపులు
- అభిమానుల మధ్య భారీ గజమాలతో బైక్ ర్యాలీ నిర్వహించిన బిఆర్ సేన నాయకులు





గజమాలతో అభిమానుల మధ్య బండి రమేష్

**శేరిలింగంపల్లి-విశాలభారతి:** భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ జన్మదిన వేడుకలు శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో బి.ఆర్.యువసేన అభిమానులు,కార్యకర్తలు, శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో నాయకులు,అభిమానులు, పార్టీ కార్యకర్తలు,భారీ సంఖ్యల్లో పాల్గొని బండి రమేష్ తన అభిమానుల మధ్యలో కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అంతకుముందు బండి రమేష్ మియాపూర్ లోని హే మదుర్గ ఆలయంలో వెంకటరమణ రవీందర్రావు,సాయన్న,ఉమేష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాదాపూర్ డివిజన్లోని కల్వరి టెంపుల్ లో సత్య రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి కేక్ కట్ చేశారు. మాదాపూర్ డివిజన్లోని దర్గాలో సలీం,మున్నాఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బండి రమేష్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఆదిత్య నగర్ లో ఒమేగా వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపులో బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను, పంపిణీ చేశారు. ప్రేమ్ నగర్ లోని పేద మహిళలకు, వృద్ధులకు,చీరలు పంపిణీ చేశారు.అనంతరం కూకట్పల్లి చౌరస్తాలో మాజీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిల్వర్ మౌనేష్ కుమార్ ఆధ్వర్యంలో దాదాపుగా 200 బైక్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తల మధ్య భారీ కేకును కట్ చేశారు.హైదర్ నగర్ లో దొరబాబు,ఆశిష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేకును కట్ చేశారు. తర్వాత హాఫీజ్ పెట్ డివిజన్లోని ప్రకాష్ నగర్ లో ఉద్యమ నేతలు శేఖర్ గౌడ్, సంగారెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బండి రమేష్ పాల్గొని భారీ కేకును కట్ చేసి,పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.కొండాపూర్ డివిజన్లోని ప్రేమ్ నగర్ లో బాలరాజ్ అంజద్ అమ్ము ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో రమేష్ పాల్గొని కేకను కట్ చేసి వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు.కాకర్ల అరుణ,దేవేందర్ ఆధ్వర్యంలో వివేకానంద సేవా సమితి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం,పండ్లు పంపిణీ వృద్ధ మహిళలకు చీరలు అందజేశారు. కొండాపూర్ సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ లో బండి రమేష్ పాల్గొని కేక్ కట్ చేశారు. మియాపూర్ ఆల్విన్ కాలనీ చౌరస్తా బి.ఆర్.యువసేన ఆధ్వర్యంలో భారీ గజమాలతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ కి సత్కారం చేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆనంద్ కుమార్ గౌడ్ పాల్గొని బండి రమేష్ ను ఘనంగా సన్మానించారు. ముగ్గురు పేద విద్యార్థులకు చదువుల ఖర్చు నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు.అదే విధంగా బండి రమేష్ సైన్యం లోగో, బండి రమేష్ సేవాసమితి వెబ్ సైట్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ నేత మల్లికార్జున శర్మ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, కొండాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ గౌడ్, మియాపూర్ మాజీ కౌన్సిలర్ రామచందర్ ముదిరాజ్,నందన్ సింగ్, ఠాకూర్, బి.ఆర్ సేవ కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .



జన్మదిన సందర్భంగా హిమదుర్గాలయంలో బండి రమేష్ ప్రత్యేక పూజలు



హాఫీజ్ పెట్ లోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు.



పరిశుద్ధ కార్మికులకు చీరలు పంచుతూ..



# ఆకట్టుకున్న భరతనాటి ప్రదర్శన

**శేరిలింగంపల్లి విశాలభారతి:** మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు భరతనాట్యం మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రముఖ భరతనాట్య కళాకారిణి శ్రీమతి మిలన్ బీవీ తన భరతనాట్య ప్రదర్శనలో భాగంగా గజవదన బెదువే, రార రాజీవ లోచన, సభాపతికి మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. తర్వాత కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా గురువర్యులు సంధ్య కార్తీక్ శిష్య బృందం మూషిక వాహన, తాండవ నృత్యకారి, జతిస్వరం, రామాయణ శబ్దం,ఆనంద తాండవం,కొలువైతి వారంగా సాయి,భామాకలాపం ప్రవేశ దరువు అంశాలను లాస్య, యుక్తిక,తన్వి,అక్షయ,ఉష్శ్రీ, సాత్విక, సంహిత, సుద బిందు, ధన్యశ్రీ దీక్ష తదితరుల ప్రదర్శన చూపులను ఆకట్టుకుంది.గురువు సంధ్య కార్తీక్ కళాకారులందరికి జ్ఞాపికలను అందచేశారు.



# విద్యార్థులు చదువును ఇష్టపడి చదవాలి

**మహేష్ యాదవ్**

**విశాలభారతిగండిపేట్:** విద్యను అభ్యసించే విద్యార్థులు చదువును ఇష్టపడి చదవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు కొండే మహేష్ యాదవ్ అన్నారు. శనివారం హిమాయత్ సాగర్ 12వ వార్డ్ బీజేపీ కంటెస్టడ్ కార్పొరేటర్ దర్గ చరణ్ జన్మదిన సందర్భంగా హిమాయత్ సాగర్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ సురేష్, టీచర్ మణెమ్మ బండ్లగూడ జాగిరి మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు మహేష్ యాదవ్, డాక్టర్ ప్రేమ్ రాజ్, అంజన్ కుమార్, మహా లింగం గౌడ్, పీస్ మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, దామోదర్ రెడ్డి,శేఖర్ ముదిరాజ్, శ్రీనివాస్,నరేష్ యాదవ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఉపా చట్టాన్ని రద్దు చేయాలి

- ఉ.పా చట్టం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిది
- మార్పు కొరకు పోరాడే వారిపై నిర్బంధాలను ప్రయోగించడం బిజెపి కి పరిపాటి అయింది
- అరుణోదయ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్





**సూర్యాపేటవిశాలభారతి:** అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గౌతమి డిగ్రీ కళాశాల యందు ఉపా చట్టాన్ని రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం కు అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయగిరి పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రజా ఉద్యమకారులను నిరంకుశత్వంగా అణిచివేయడానికి ఎన్ ఐ ఎ తో ఉ.పా చట్టాన్ని ఉపయోగించుకొని జైలు పాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. రాజ్యాంగానికి విరుద్ధంగా చట్టాలను అతిక్రమిస్తూ, టాడ, పోటాలాంటి చట్టాలను 2019లో సవరణ చేస్తూ ఉపాచట్టాన్ని క్రూరత్వంగా మార్చారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా 152 మంది పైగా ఎలాంటి ఆధారాలు లేకుండా,చివరికి చనిపోయిన వారి పై కూడా దేశద్రోహ కేసులు నమోదు చేశారు. ఈ వ్యవస్థ మారాలని పాలకవర్గాలపై పోరాటం చేస్తున్న విప్లవకారులపై, మార్పు కొరకు పోరాడే వారిపై నిర్బంధాలను ప్రయోగించడం బిజెపి ప్రభుత్వానికి పరిపాటి అయిందని దుయ్యబట్టారు. సాయిబాబా, వరవర రావు చివరికి హరగోపాల్ సార్ పై కూడా ఉపా చట్టాన్ని ప్రయోగించడం అన్యాయం అన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామిక విలువలకు మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని విమర్శించారు. ఉపా చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో అన్ని సంఘాలతో బలమైన పోరాటాలు నిర్మిస్తామని హెచ్చరించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ (ఎం_ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ మాట్లాడుతూ మోడీ, కేసీఆర్ లు ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ప్రజల కోసం పనిచేసే ప్రజా సంఘాల నాయకులపై నిర్బంధాన్ని ప్రయోగించడం అవివేకం అన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు సిపిఐ (ఎంఎల్ )రాష్ట్ర నాయకులు బుద్ధ సత్యనారాయణ బిసిపి జిల్లా కార్యదర్శి చామకూరి నరసయ్య, పిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అవుల నాగరాజు, ఎల్ ఏచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు నాగేందర్,కోటయ్య, సీపీ ఐ (ఎంఎల్) నాయకులు బాలస్వామి,ప్రజా నాట్యమండలి నాయకులు రాంబాబు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహారావు,నారబోయిన వెంకట్ యాదవ్,బి ఎస్ పి నాయకులు దాసరి రాములు, రామకృష్ణ రెడ్డి,గంట నాగయ్య, సైదులు,శంకర్,పిడమర్తి భరత్, నర్సిరెడ్డి, పవన్ పాల్గొన్నారు.





# పేద విద్యార్థులకు అండగా ఉంటా

- కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేసీఆర్ విఫలం
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం
- ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**శాలిగౌరారం విశాలభారతి:** తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో మోడల్ స్కూల్ ఉంది.ఇక్కడ 700 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. కనీస వసతులు లేకుండా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు. ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. 4 లక్షల రూపాయలతో టాయిలెట్స్ కట్టించారు. విద్యార్థుల కోసం డిజిటల్ క్లాసులు పెట్టించారు. ఎల్ఈడీ లైట్స్ ఏర్పాటు చేయించారు. పిల్లలకి రోజూ పాల కోసం ప్రతి నెలా 30 వేల రూపాయలు ఇస్తానన్నారు. అలాగే, డ్రింకింగ్ వాటర్ బార్స్ రిపేర్ చేయించారు. సీసీటీవీ కెమెరా పెట్టించారు.100 మంది పిల్లలకి వారి చదువులకి అండగా ఉంటానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక వసతులు ఉండాలని గతంలో నల్గొండలోని కాలేజీల్లో సమస్యలను పరిష్కరించాన్నారు.కాంగ్రెస్ హయాంలో మంత్రిగా ఉన్నప్పుడు నల్గొండ జిల్లాకు 17 మోడల్ స్కూల్స్ వచ్చాయని, అందుకే, వీటి బాధ్యతను తీసుకుంటున్నారు.అన్ని స్కూళ్లలో నెలలోపు అన్ని సమస్యలను పరిష్కరిస్తానన్నారు. అందులో భాగంగానే వల్లాల మోడల్ స్కూల్ లో శ్రీకారం చుట్టామని ,విద్యార్థులకు డిజిటల్ క్లాసులు కూడా అందిస్తామన్నారు. ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సీఈవో గోనారెడ్డి ఆధ్వర్యంలో వల్లాల మోడల్ స్కూల్ లో డిజిటల్ క్లాసులు పెట్టిస్తాన్నారు. ఎంపీ ఫండ్స్ నుంచి నిధులు మంజూరు చేసి స్కూల్ భవనంపై ఇంకో ఫ్లోర్ కట్టిస్తామని,పదో తరగతి చదువుతున్న విద్యార్థులకి 9 నుంచి 9.5 మెరిట్ మార్కులు వచ్చిన వారికి 25 వేల రూపాయలు. 9.5 నుంచి 9.9 మెరిట్ మార్క్స్ వారికి 50 వేల రూపాయలు. 10కి 10 మెరిట్ సాధించిన వారికి లక్ష రూపాయలు ఇస్తామన్నారు.విద్యార్థులు ఉన్నత చదువులకు ఈ నగదు తోడ్పాటు అందిస్తుందన్నారు. పది, ఇంటర్ సమయం చాలా కీలకమని విద్యార్థులు ఎంతో కష్టపడి చదవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేసీఆర్ విఫలం చెందారని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన కార్మికులంటే కెసిఆర్ కు పట్టింపు లేదన్నారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్



మెంబర్ డాక్టర్ వడ్డేపల్లి రవి ఆకారం సర్పంచ్ సమరం రెడ్డి వల్లాల సర్పంచ్ ఇంతియాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ కార్మికులు వల్లాల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అఖీఖ మహోత్సవానికి హాజరైన వడ్త్యా దేవేందర్ నాయక్


**డిండివిశాలభారతి:** డిండి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన కో ఆప్షన్ మెంబర్ మహమద్ వహీద్ కుమారుడు, కుమార్తెల "అఖీఖ మహోత్సవానికి" గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, రైతు బంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య లతో కలిసి ముఖ్య అతిథులుగా దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శంకర్, జబ్బర్ లాల్, సర్వన్, ప్రజా ప్రతినిధులు,యువజన నాయకులు ఖాదర్ బాబా, రమేష్, రాకేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.




## లక్కీ డ్రా భాదితులకు న్యాయం చేయండి

ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత
ముత్యాల సునీల్ కుమార్

**బాల్కొండవిశాలభారతి:** లక్కీ డ్రా పేరుతో అమాయక ప్రజలను మంత్రి ప్రశాంత్ రెడ్డి అనుచరులు మోసం చేశారని ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ ఆరోపించారు. శనివారం మోర్తాడ్ మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సునీల్ మాట్లాడుతూ లక్కీ డ్రా పేరుతో మంత్రి అనుచరులు ప్రజల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసి వారికి మొండి చెయ్యి చూపించారని అన్నారు.మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరన్న అహంకారం మంత్రి అనుచరులకు ఉందని చెప్పారు.నియోజకవర్గంలో ప్రజల దగ్గర నుండి కోట్ల రూపాయలు వసూలు చేశారని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం హెచ్చరించినా ప్రజలకు న్యాయం చేయలేదని అన్నారు.లక్కీ డ్రా భాదితులు ప్రతిరోజు తనను సంప్రదిస్తున్నారని తెలిపారు.అభివృద్ధి పేరుతో మంత్రి దోచుకుంటు ఉంటే, ఆయన అనుచరులు స్కింల పేరుతో స్కాంలు చేస్తూ ప్రజలను దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు.తక్షణమే నియోజకవర్గంలో ఉన్న లక్కీ డ్రా బాధితులకు న్యాయం చేయాలని, లేదంటే భాదితులందరితో కలిసి మంత్రి ఇంటి ముందు ధర్నాకు దిగుతామని సునీల్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సునీల్ సేన సభ్యులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎంపీపీ వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు
- ఫంక్షన్ హాల్ నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ
- గజమాలతో సత్కరించిన అభిమానులు

**గుర్రంపోడువిశాలభారతి:** ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు గుర్రంపోడు ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీపీ మంచి కంటి వెంకటేశ్వర్లు జన్మ దినోత్సవ వేడుకలు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీపీ వెంకటేశ్వర్లు నిరంతరం మండల అభివృద్ధి కోసం పరితపిస్తాడని, గ్రామాల అభివృద్ధి కోసం నిధుల గూర్చి తన దృష్టికి తీసుకొస్తాడని అలాంటి వ్యక్తి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని గుర్రంపోడ్ మండల అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఇంకా ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఎంపీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపట్ల ఆదరాభిమానాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఎమ్మెల్యే భగత్ కుమార్ నాయకత్వంలో గుర్రంపోడు మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాధన సంపత్ కుమార్, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు,పెద్దవూర జడ్పిటిసి అబిడి కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, జటావత్ రవి నాయక్,వైస్ వైసిపి వజ్జా ధనంజయ,పిఎసిఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న,మండల పార్టీ కమిటీ నాయకులు,సర్పంచ్ లు ఎంపీటీసీలు, ఉద్యమకారులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, గ్రామ శాఖ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## బోనాల పండుగ శుభాకాంక్షలు

కార్పొరేటర్ శారదాఈశ్వర్ రెడ్డి

**మేడిపల్లివిశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బోనాల పండుగకి అమ్మవారి దేవాలయాలు అంగరంగ వైభవంగా ముస్తాబు అయినాయి.ఈ సంద్భంగా డివిజన్ ప్రజలకు స్థానిక కార్పొరేటర్ బైటింటి శారదాఈశ్వర రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.




## విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలి

జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్

**జఫర్ గడ్ విశాలభారతి:** మండలంలోని తిమ్మంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి జడ్పిటిసి ఇల్లందుల బేబి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క చదువు పట్ల కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశాలకు తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు హాజరు కావాలన్నారు.గత ఏడాది తరగతిలో ఫస్ట్ ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు బ్యాడ్జీలను అందచేశారు.విద్య ద్వారానే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించ గలుగుతారని ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, లక్ష్యసాధనలో విద్యార్థులు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం భోజనాలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి,ఉపాధ్యాయులు, ప్రైమరీ స్కూల్ చైర్మన్ కుంభోజి మహాదేవ్,తాళ్లపల్లి రమేష్,మాచర్ల చందర్, చెన్నూరి రమేష్,సారయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలి

జడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక

**మోతెవిశాలభారతి:** ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలని జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక యుగేందర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్ లో మండల పరిషత్ అధ్యక్షురాలు ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠత్మకంగా పేద ప్రజలకు సేవ చేయాలనే తపన తో సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే అధికారులు విధులు నిర్వహించడం లో అలసత్వం చేయడం మంచి పద్ధతి కాదని మండి పడ్డారు.అధికారులు ప్రజా ప్రతినిదులు సమన్వయం తో ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు గ్రామాలలో కరెంట్ సక్రమంగా సరఫరా కావడం లేదని సర్పంచ్ లు యం పి టి సి లు సభా దృష్టికి తేవడం తో విద్యుత్ అధికారి పై అసహనం వ్యక్తం చేశారు ఏ ఈ శాంతి స్పందించి సిబ్బంది కొరత తో అనుకున్న వేగంగా పనులు జరగడం లేదని చెప్పారు సిబ్బంది కొరత ట్రాన్స్ ఫార్మర్ లు కరెంట్ పోల్స్ వంటి వాటి పై యస్ ఈ తో మాట్లాడి వెంటనే చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తానని చైర్మన్ చెప్పారు మళ్ళీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు ఆరోగ్య సమస్యల తో ప్రాథమిక సబ్ సెంటర్ కు వచ్చిన తుమ్మల పల్లి సర్పంచ్ వాసం శెట్టి రమేష్ కు బి పి చెక్ చేయాలని హెల్త్ సిబ్బందిని అడగగా బి పి ఆపరేటర్ పని చేయడం లేదని షుగర్ పరీక్ష చేయమన్న కిట్స్ లేవనడం తో దిక్కు తోచక ఇంటి దారి పట్టినట్లు జడ్పీ చైర్మన్ దృష్టికి తెచ్చారు స్పందించిన చైర్మన్ ప్రజా ప్రతినిదులకు కూడా వైద్యం చేయలేక పోతే గ్రామాలలో ప్రజల పరిస్థితి ఏమిటని వైద్య శాఖ అధికారులను ప్రశ్నించారు రాష్ట్ర ప్రభుత్వం సూర్యాపేట జిల్లా వైద్య ఆసుపత్రి లో సుమారు ఒక వంద నాలుగు రకాల రోగాలకు రక్త పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. యన్ పి పి ముప్పాని ఆశ తన స్వంత గ్రామానికి రోడ్డు సక్రమంగా లేదని రహదారి లేదని వెంటనే రహదారి కి మరమత్తులు చేయించాలని చైర్మన్ దృష్టి కి తెచ్చారు పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు వెంటేనే మంజూరు చేయించాలని. రాఘవ పురం సర్పంచ్ గుండాల గంగులు కోరారు. ఈ కార్యక్రమం లో జడ్పీటిసి పంధిళ్ళ పల్లి పుల్లారావు వైస్ యం పి పి మైనం పాటి సునీత యన్ పి డి ఒ వెంకటా చారి యం పి ఒ హరిసింగ్ యం పి టి సి ల పోరం అధ్యక్షులు కాంపాటీ వెంకన్న మద్ది మధుసూధన్ రెడ్డి కవిత పగడాల విద్యావతి వెంకట్ రెడ్డి సర్పంచ్ లు మెట్టు అలివేల నారాయణ రెడ్డి యుగెందర్ రెడ్డి గుండాల గంగులు అయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



## ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలి

శ్రీ సాయి నగర్ కాలనీ వాసులు
డిపో మేనేజర్ కు వినతి

మేడిపల్లివిశాలభారతి:పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ 25 డివిజన్ లోని శ్రీ సాయి నగర్ కాలనీ వాసులు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని శనివారం 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్ష కార్యదర్శులు చెంగుచెర్ల డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి త్వరలో బస్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్ చారి, కార్యదర్శి ఇబ్రహీం, భాను ప్రకాష్, నాగరాజు, మధుసూదన్, రాజేశ్వరి, లక్ష్మి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా బోనాల ఉత్సవాలు జరుపుకోవాలి

కుర్ర శివకుమార్ గౌడ్

**మేడిపల్లివిశాలభారతి:** తెలంగాణ లో మహిళలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించుకునే బోనాల ఉత్సవాలను అత్యంత విజయవంతంగా నిర్వహించుకోవాలని పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో ప్రజలంతా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని అదే సందర్భంగా భక్తులకు కావాల్సిన అన్ని రకాల ఏర్పాట్లను పీర్జాదిగూడ మునిసిపల్ అధికారులు ఏర్పాటు చేశారని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేలా మేడిపల్లి పోలీసులు పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.



## పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- పేరుగు పోతున్న చెత్తను తొలగించాలి
- సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది

**భద్రాచలం విశాలభారతి:** బహుజన్ సమాజ్ పార్టీ మండల కార్యదర్శి శెట్టి బాలాజీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు సమ్మె న్యాయ బద్ధమైనదని ఆ సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ మండల కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా శెట్టి బాలాజీ మాట్లాడుతూ పంచాయతీ వర్కర్స్ కరోనా సమయంలో ఎనలేని సేవలు చేశారని ఆ సమయంలో వారిని జై జవాన్ జై కిసాన్ అన్న మాటలకు ఎంత విలువ ఇచ్చారు పారిశుద్ధ్య కార్మికులకు అంతే విలువ ఇచ్చి గౌరవ మర్యాదలతో సత్కరించి హారతి పట్టి పూలదండలతో వారి సేవలను కొనియాడారని వారన్నారు .సొంత కుటుంబం వాళ్లే దగ్గరకు రాని సందర్భాల్లో చనిపోయిన శవాలను కూడా పంచాయతీ కార్మికులు మోసి ఖననం చేశారని ఈ విషయాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలని వారన్నారు. వాళ్ళ కుటుంబాలను సైతం వదిలిపెట్టి కరోన మహమ్మరికి ఎదురు నిలబడి ఎనలేని సేవలు అందించిన వారికి ఈరోజు వారి కుటుంబాలను వదిలిపెట్టి రోడ్లమీద సమ్మె చేసే పరిస్థితి దాపురించిందని గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించటం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాన్ని పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్




చేశారు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 20000 వేతనాన్ని పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పారిశుద్ధ్య కార్మికుల సమ్మె వలన భద్రాచలం పట్టణంలో అధికంగా చెత్త పేరుకు పోతుందని కుళ్ళిపోయి దుర్వాసన వస్తూ పురుగులు పడుతున్నాయని ఈ పరిస్థితి ఇట్లానే ఉంటే భద్రాచలంలో అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తక్షణమే ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని లేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు కోట్ల రూపాయలు అనేక పథకాల రూపంలో ఖర్చు చేస్తూ బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు నిధులు పక్కదారి పట్టిస్తూ ప్రజల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. అనవసరమైన ఖర్చు చేస్తున్న నిధులు జీతాల రూపంలో పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించి వారి సేవలను దేశానికి చాటి చెప్పేలా ఉండాలని బహుజన్ సమాజ్ పార్టీ మండల కార్యదర్శి శెట్టి బాలాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ఫలహారం బండ్ల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరువిశాలభారతి :** ఆషాడ మాసం బోనాల పండుగను పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని వివిధ కాలనీలలో నిర్వహించిన అమ్మవారి ఫలహారం బండ్ల ఊరేగింపు కార్యక్రమాలలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **లబ్ధిదారులకు గొర్రెల యూనిట్ల పంపిణీ**

**పటాన్ చెరువిశాలభారతి :** దేశంలోనే మొట్ట మొదటిసారిగా గొల్ల కురుమల ఆర్థిక స్వావలంభన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రెండవ విడత గొర్రెల పంపిణీలో భాగంగా శనివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో బండ్లగూడ, రామచంద్రపురం డివిజన్లకు సంబంధించిన 12 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..20 మేకలు ఒక పోటేలుతో కూడిన యూనిట్ ధర ఒక లక్ష 75 వేల రూపాయలు కాగా సభ్యుడు 43,750 రూపాయలు చెల్లిస్తే, ప్రభుత్వం ఒక లక్ష 31 వేల 350 రూపాయలు సబ్సిడీ చెల్లిస్తోందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, పశు వైద్య అధికారి వంశీకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణవేణి స్కూల్ లో వైభవంగా బోనాల మహోత్సవం

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు పట్టణం శాంతినగర్ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ దీపా దేవానంద్ గౌడ్ బోనాల పండుగను నిర్వహించారు. బోనాల పండుగలో భాగంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బోనాల పండుగలో ఆనందంగా పాల్గొన్నారు. మేళ తాళాలతో, డప్పు చప్పులతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్లి బోనం కుండను నైవేద్యముగా పోచమ్మ తల్లికి సమర్పించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో విద్యాసంస్థ, విద్యార్థిని విద్యార్థులు అత్యంత ఉన్నత స్థితికి ఎదగాలని ప్రిన్సిపల్ దీపా దేవానంద్ గౌడ్ కోరుకున్నారు. అదేవిధంగా బాలికలు పట్టు బట్టలతో, బాలురు పట్టు పంచెలతో, కొంతమంది విద్యార్థులు పోతురాజు వేషధారణతో ఎంతో అందంగా కనిపించారు. ఆలయ ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో అలరించారు. బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ప్రిన్సిపల్ దీపా దేవానంద్ గౌడ్ కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**సర్పంచ్ కరుణ శ్రీ**

**నూతనకల్ విశాలభారతి:** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సబ్ హెల్త్ సెంటర్ లో ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే జన ఆరోగ్య సమితి కార్యక్రమంలో నూతనకల్ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైంది కావున ప్రజలందరూ సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు . ప్రతి ఒక్కరూ ఇంటిని ,ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం లు.జ్యోతి, పుష్ప, హెల్త్ అసిస్టెంట్ నగేష్ ఆశాలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది..




## కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా ప్రభుత్వ విద్యాసంస్థలు

- **సమాజసేవలో గ్లాండ్ ఫార్మా సేవలు అభినందనీయం**
- **జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 14 అదనపు తరగతులు, క్యాంటీన్ గదుల ప్రారంభం**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు విశాలభారతి :** కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో 3 కోట్ల 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 14 అదనపు తరగతులు, క్యాంటీన్ గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు. పాఠశాలకు కావలసిన పూర్తిస్థాయి ఫర్నిచర్ ను పరిశ్రమ పాఠశాలకు అందజేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని గ్లాండ్ ఫార్మ పరిశ్రమ యాజమాన్యాన్ని కోరిన వెంటనే పరిశ్రమ సిఎస్ఆర్ హెడ్ రఘురామన్ వెంటనే స్పందించి మూడు కోట్ల 20 లక్షల రూపాయలు నిధులతో ఆధునిక వసతులతో గదులు, ఫర్నిచర్, ఇద్దరు ఉపాధ్యాయులు, ఒక స్కావెంజర్, ఒక అటెండర్ను నియమించడం పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం.. ప్రభుత్వ విద్య వ్యవస్థలో విప్లవత్మక మార్పులు చోటు చేసుకున్నాయని తెలిపారు.

ఒకనాడు ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల అడ్మిషన్ల కోసం ఉపాధ్యాయులు బడిబాట ద్వారా తిరగాల్సిన పరిస్థితుల నుండి నేడు ప్రభుత్వ గురుకులాల్లో ఒక సీటు కేటాయించాలని మంత్రుల స్థాయి సిఫార్సులు చేయించుకోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నమయ్యాయని అన్నారు. ఇందుకు ప్రధాన కారణం ఉచితంగా నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఆధునిక వసతులు కల్పించడం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర రావు, గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సిఎస్ఆర్ హెడ్ రఘురామన్, మండల విద్యాధికారి రాథోడ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పట్టణ పుర ప్రముఖులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు

- **కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్**
- **బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు**


**పటాన్ చెరువిశాలభారతి** : కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిన్నారం మండలం లక్ష్మీపతిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాషా, ఖదీర్, గణేష్, శివ కుమార్, రాము తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాట శ్రీనివాస్ గౌడ్ వారికి పార్టీ కండువాలు వేసి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ రాజ్యం వస్తుందని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగుల ఆత్మహత్యలు, రైతుల కన్నీరు ఆగడం లేదని ఆవేదం వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని బీఆర్ఎస్ మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రఅభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు రాధా క్రిష్ణ, కరుణాకర్, రమేష్ గౌడ్, యాదగిరి, పట్నం శ్రీనివాస్, బి.నర్సింలు, కె అశోక్, పి మల్లేష్, యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## పాశమైలారం, రామేశ్వరంబండలో ఘనంగా బోనాలు

- **అమ్మవారికి కాట శ్రీనివాస్ గౌడ్ పూజలు**

**పటాన్ చెరువిశాలభారతి :** ఆషాడమాస బోనాల సందర్భంగా పటాన్ చెరు మండలం పాశమైలారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ దుర్గ దేవి అమ్మవారి బోనాల జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ నేత కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామేశ్వరం బాండ గ్రామంలో వార్డ్ సభ్యుడు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపులో కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీశైలం, శ్రీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్, జిన్నారం మండల్ ప్రెసిడెంట్ క్రిష్ణ, ఎంపీటీసీలు నరేందర్ రెడ్డి, అంజి రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, వెంకట్ గౌడ్, మాధవ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, భవాని గౌడ్, ఎన్ నర్సింలు, సిఎచ్ రాములు, జె. క్రిష్ణ, ఏ.పాండు, రమేష్, శ్రీనివాస్, టి.శంకర్, కె.సత్యనారాయణ, వి. శ్రీనివాస్, పాపమ్మ, పాల్గొన్నారు.






## దేవాలయ నిర్మాణానికి రూ.50,000/ విరాళం అందజేసిన కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరువిశాలభారతి :** అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ రూ.50,000 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, సందీప్, శ్రీను, జి ప్రసాద్, ఏడుకొండలు, సూరిబాబు పాల్గొన్నారు.

**తెల్లాపూర్ బోనాల ఉత్సవంలో పాల్గొన్న 'కాట'..**


ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలో వైభవంగా నిర్వహించిన బోనాల ఉత్సవంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్. రవీందర్, కౌన్సిలర్ భరత్, మాజీ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్యామ్ రావు, వడ్డె నర్సింలు, సుధాకర్ రెడ్డి, కొల్లూరి శ్రీను, సోషల్ మీడియా ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, ఎ శ్రీనివాస్, గాంధీ, పవన్ కుమార్, విక్రమ్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




## శృంగేరి శక్తి పీఠం సందర్శించిన నీలం మధు ముదిరాజ్

**శారదా దేవి అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నేత**

**పటాన్ చెరువిశాలభారతి:** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ కర్నాటక రాష్ట్రంలోని శృంగేరి శక్తిపీఠం సందర్శించి, శారదాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం జగద్గురు శంకారాచార్య విధుశేఖర భారతి సన్నిదానం స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ ఏడాది తనకు అన్నివిధాలుగా బాగుందని, అనుకున్న విధంగానే అన్నీ బాగా జరుగుతాయని స్వామి వారు చెప్పినట్టు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. ప్రజా సేవలో మరింత ముందుకు సాగుతామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావుల మార్గదర్శనంలో సేవ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సేవలందిస్తానని తెలిపారు.





## డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల ప్లాట్ల లబ్ధిదారులు ఎంపిక

**మఠంపల్లి విశాలభారతి:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలోని యాతవాకిళ్ళ గ్రామ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రాజు ఆధ్వర్యంలో శనివారం గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో గత కొంతకాలం క్రితం నిర్మించబడి ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లకై గ్రామస్తుల నుంచి దరఖాస్తులను కోరడం జరిగింది.మొత్తం 20 డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఉండగా గ్రామస్తుల నుంచి 231 దరఖాస్తులు వచ్చాయి .వాటిలో థర్డ్ పార్టీ ద్వారా ఎంక్వయిరీ చేయగా 29 మందిని నిజమైన లబ్ధిదారులుగా గుర్తించారు.అందులో 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మాత్రమే నిర్మాణంలో ఉండగా మిగిలిన 9 మందికి కాళీ ప్లాట్లను మంజూరు చేశారు.డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం కాగా మిగిలిన కాలి ప్రదేశాన్ని 72 ప్లాట్లుగా విభజించారు.వీటి కొరకు గ్రామస్తుల నుంచి దరఖాస్తు కోరగా 184 మంది దరఖాస్తు చేసుకున్నారు. వాటిలో ప్లాట్ ల కొరకు నిజమైన లబ్ధిదారుల్ని ఎంక్వయిరీ చేయగా 63 మందిని గుర్తించారు.

మొత్తంగా గ్రామంలో నిజమైన లబ్ధిదారులకు 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు , 72 ప్లాట్లను మంజూరు చేశారు .ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల ఆర్ ఐ, జడ్పిటిసి జగన్ నాయక్,ఉప సర్పంచ్ శాంతి నరసింహారెడ్డి, వార్డు మెంబర్లు శ్రీదేవి, నాగయ్య, కాటాల లింగయ్య, కొత్తూరు వెంకన్న,కుక్కల రమణ,మండల పార్టీ నాయకులు కోలాహలం కృష్ణంరాజు, సైదా హుస్సేన్,నాగుల్ మీరా,నాగరాజు,సోషల్ మీడియా ఇన్చార్జి బైరి నరేష్, గొట్టం ప్రకాష్,బొమ్మ కంటే బాలనాగయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




# జుక్కల్ బరిలో ఎన్నారై..

**కమలం టికెట్ పై ఆసక్తి**

**నిజామాబాద్ బ్యూరో విశాల భారతి:** రాష్ట్రంలో ముందస్తు ఎన్నికల వేడి రాజుకుంటుండగా పోటీ చేసేందుకు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు దీటుగా ప్రధాన ప్రతిపక్షాలు కత్తులు దూస్తున్నాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రిజర్వ్ నియోజకవర్గమైన జుక్కల్‌లో పోటీ చేసేందుకు ఎన్ఆర్ఐ ఆసక్తి చూపుతున్నారు. ఎన్ఆర్ఐ గాజుల బుచ్చన్న జుక్కల్ నుంచి బీజేపీ టికెట్ ఆశిస్తున్న వారిలో కీలకంగా ఉన్నారు. అందుకోసమే ముందు వరుసలో ఉండి పని చేస్తున్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీజేపీ పెద్దలను కలిసి వారి మన్ననలను పొందే పనిలో పడ్డారు. అరుణతార పార్టీ జిల్లా అధ్యక్షురాలుగా కొనసాగుతూ జుక్కల్ కేంద్రంగా నాలుగున్నర ఏళ్లుగా పని చేస్తున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ టికెట్ తనకంటే తనకంటూ పార్టీలో పావులు కదుపుతున్నారు.ఉమ్మడి జిల్లాలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గంగా ఉన్న జుక్కల్‌లో గతంలో ఎన్నికైన పాలకులు చేసిన డెవలప్‌మెంట్ ఏమీ లేదు. నేటికి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడలేదు. ఉమ్మడి జిల్లాకు సాగు, తాగునీరందించే నిజాంసాగర్ ప్రాజెక్టు జుక్కల్ నియోజకవర్గంలోనే ఉన్నా చాలా ప్రాంతాలకు సాగునీటితో పాటు తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. కౌలాస్ నాలా ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తికాకపోవడంతో కొన్ని ప్రాంతాలకు మాత్రమే సాగునీరు అందుతోంది. మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దులు ఉండడంతో భిన్న వాతావరణం ఇక్కడ కనిపిస్తుంది. 1970 దశకంలో జుక్కల్‌ను ఎస్సీ రిజర్వుగా ప్రకటించినప్పటికీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉండిపోయింది. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండల కేంద్రానికి చెందిన గాజుల బుచ్చన్న ఉన్నాడు ప్రవాస భారతీయుడు. ప్రస్తుతం మంజిరా నదిని కాపాడాలని సేవ్ మంజిరా పేరుతో ఉద్యమాన్ని చేస్తున్నాడు. బుచ్చన్న బీజేపీ నాయకత్వంతో ఉన్న సంబంధాలతో తనకే టికెట్ వస్తుందని ఆశతో ఉన్నారు. గతంలో జుక్కల్ నుంచి పోటీ చేయాలని ప్రయత్నించిన నాయుడు ప్రకాశ్‌కు బీజేపీ నాయకత్వం ట్విస్టు ఇచ్చింది. అప్పటి వరకు కాంగ్రెస్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే అరుణతారను జుక్కల్ బరిలో నిలిపి అక్కడ ప్రచారం చేసుకుని పోటీ చేయాలనుకున్న నాయుడు ప్రకాశ్‌ను బాన్సువాడకు సాగనంపింది. అక్కడ పోటీ చేసిన ఆయనకు డిపాజిట్ దక్కలేదు. అరుణతారతో పాటు బుచ్చన్న పోటీ చేస్తే ఎలా ఉంటుందని నాయకత్వం ఆలోచనలో పడింది. ప్రస్తుతానికి అక్కడ సిట్టింగ్‌కే బీఆర్ఎస్ టికెట్ అని మంత్రి కేటీఆర్ ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్‌లో టికెట్ల కుమ్ములాటలు కొలిక్కి రాకముందే బీజేపీ బెర్త్‌ను ఖరారు చేసుకునే పనిలో బుచ్చన్న ఉన్నారు.



## పేరాలసిస్‌తో ఇబ్బంది పడుతున్న యువకునికి మంత్రి వేముల భరోసా

**బాల్కొండవిశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన కె.సూర్య (21), పేరాలసిస్ వచ్చి నిమ్స్ లో జాయిన్ అయ్యారు. ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు ద్వారా మంత్రి దృష్టికి తీసుకురాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కొరకు రూ.3లక్షల ఎల్ఓసిని మంత్రి మంజూరు చేయించారు. మంజూరు చేయించిన ఎల్ఓసి కాపీని కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు.నిరుపేదలమైన మాకు మెరుగైన వైద్య చికిత్స కొరకు రూ. 3లక్షల ఎల్ఓసి మంత్రి మంజూరు చేశారని ,మంత్రి ప్రశాంత్ రెడ్డి మేలు మర్చి పోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేసారు.




## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- **పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్.**
- **యూనివర్సిటీ అధ్యక్షులు వి.సంతోష్ లు డిమాండ్.**

**నిజామాబాద్ బ్యూరోవిశాల భారతి:** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, యూనివర్సిటీ అధ్యక్షులు వి.సంతోష్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేశారు. శనివారం నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం మండల కేంద్రంలో జరుగుతున్న గ్రామ పంచాయితీ కార్మికుల 10 వ రోజు సమ్మెకు పి.డి.ఎస్.యూ బృందం మద్దతు తెలియజేసింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామ పంచాయితీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె తో పారిశుధ్య పనులు నిలిచిపోయాయని , ప్రతి గ్రామంలో శుభ్రంగా ఉంచేది గ్రామపంచాయతీ కార్మికులేనని , గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనలు ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని తీసేయాలని, వారసత్వ పనిని కొనసాగించా లని, , ఎమ్మెల్యే ల జీతాలు పెంచుకున్నట్టే కార్మికుల జీతాలు పెంచాలని, సమ్మె చేస్తున్న కార్మికుల డిమాండ్స్ ను వెంటనే పరిష్కరించాలని లేనిచో పి.డి.ఎస్.యూ కూడా వారి ఉద్యమంలో పాల్గొంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు సునీల్ ,రవీందర్,శివసాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై రేషన్ బియ్యమే బలవర్ధకం.. పుష్టికరం...

- కేంద్రం నిర్ణయంతో ఇకపై రేషన్ షాపుల్లో ఎఫ్ఆర్‌కే బియ్యం పంపిణీ...
- శారీరక రుగ్మతలను పోగొట్టి, పరిపుష్టి ఆరోగ్యాన్నిచ్చే ఎఫ్ఆర్‌కే బియ్యాన్ని రేషన్ బియ్యంలో మిక్స్ చేసి పంపిణీ...
- మరో రెండు నెలల్లో తెలంగాణ వ్యాప్తంగా అమలుకు రంగం సిద్ధం...
- కేంద్రం కీలక నిర్ణయం..
- గతంలో వెనుకబడిన ప్రాంతాలకే పరిమితమైన ఎఫ్ఆర్‌కే బియ్యం.. ఇకపై అన్ని రేషన్ షాపులకూ వర్తింపు...
- మిల్లర్లకూ కచ్చితమైన ఆదేశాలు..
- ఎఫ్ఆర్‌కే బియ్యాన్ని అందించేందుకు మిషనరీలను కొనుగోలు చేసిన రైస్ మిల్లర్లు.. ధర వెచ్చించి అమ్మకాలు..



**నిజామాబాద్ బ్యూరో-విశాలభారతి:**
రేషన్ బియ్యమా..? అబ్బా ముక్కిపోయి... ఏదో వాసన. దొడ్డు బియ్యం.. గొంతులోకి దిగవు. మెరిగలు కూడా. పంటికింద రాళ్లు.. సామాన్యులు తినడం కష్టం. ఇలాంటి అభిప్రాయాలే ఉన్నాయి రేషన్ బియ్యంపై దీంతో చాలా మంది వీటిని తినడం మానేశారు. రేషన్ డీలర్లకో.. బయట బ్లాక్ దందా చేసేవాళ్లకో అమ్ముకుంటున్నారు. లేదా అలాగే వదిలేస్తున్నారు.రేషన్ షాపుల్లోనే. రేషన్‌కార్డు ద్వారా ప్రయోజనాలు ఉంటాయనే దీన్ని ఉంచుకుంటున్నారు తప్ప.. రేషన్ బియ్యం తినే వారి సంఖ్య నానాటికీ తగ్గిపోతూ వస్తున్నది. కానీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ఇప్పుడు రేషన్ బియ్యం పేదలకు ఓ వరంగా మారనున్నాయి. వారికి ఈ బియ్యం బలవర్ధక ఫుడ్‌గా మారనుంది.

ఎందుకంటే ఇకపై ప్రతీ నలభై కిలోల బియ్యంలో అరకిలో ఫార్టిఫైడ్ రైస్ కర్నల్స్ (ఎఫ్ఆర్‌కే) బియ్యాన్ని మిక్స్ చేసి పంపిణీ చేయనున్నారు. అసలు ఈ ఎఫ్ఆర్‌కే అంటే ఏమిటీ..? చాలా మందికి తెలియదు. ఎఫ్ఆర్‌కేలో విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. వీటిని పౌర సరఫరాల శాఖ రేషన్ దుకాణాల ద్వారా సప్లై చేసే బియ్యంలో ప్రతీ నలభై కిలోలలకు ఓ అరకిలో వీటిని కలిపి సరఫరా చేస్తారు. దీంతో ఆ బియ్యం ఎంతో బలవర్ధక ఆహారంగా తయారవు తుంది. అనీమియా... తదితర మనిషి శరీరంలో వారికి తెలియకుండానే ఉన్న ఎన్నో రుగ్మతలను ఇవి పారదోలనున్నాయి. గతంలో ఈ విధానాన్ని కేంద్రం కేవలం వెనుకబడిన మరీ పేదరికంలో ఉన్న ఏరియాల్లో, ట్రైబల్ ప్రాంతాలకే పరిమితం చేసి అమలు పరిచింది.కానీ మరో నెల రెండు నెలల వ్యవధిలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని రేషన్ షాపుల్లో ఈ విధానాన్ని అమలు చేసేందుకు పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటికే సంబంధిత శాఖాధి కారులకు ఆదేశాలిచ్చింది. అయితే నాన్ ఎఫ్ఆర్‌కే బియ్యం ఇంకా రాష్ట్రంలో అక్కడక్కడా మిగిలే ఉన్నాయి. దీంతో వీటిని ముందు ఖాళీ చేసేసి ఆ తర్వాత జిల్లాల వారీగా సరిపడా ఉన్న నిలువ బియ్యంలో ఈ ఎఫ్ఆర్‌కే బియ్యాన్ని మిక్స్ చేసి పంపిణీ చేయాలని భావిస్తోంది. దీని కోసం ఓ ప్రత్యేక విభాగాన్ని పెట్టింది. వీరంతా నిబంధనల మేరకు ఎన్ని కిలోల బియ్యంలో ఎంత మోతాదులో ఎఫ్ఆర్‌కే బియ్యాన్ని కలపాలనేది శాస్త్రీయంగా ధృవీకరిస్తారు. ఆ తర్వాతే అవి రేషన్ దుకాణాలకు వెళ్తాయి. ఈ బియ్యం వండుకుని తిన్న ప్రజలకు ఎంతో ఆరోగ్యం. రోగాలు దూరం. ఇదే తరహాలో బయట రైస్ షాపులలో అమ్మేందుకు పంపే బియ్యంలో కూడా ఎఫ్ఆర్‌కే బియ్యాన్ని మిక్స్ చేయాలని కచ్చితమైన ఆదేశాలను కేంద్రం పంపింది. దీంతో రైస్ మిల్లర్లు ఇప్పటికే ఐదారు లక్షల విలువ చేసే ఈ ప్లాంట్లను కొనుగోలు చేసి తమ మిల్లుల్లో పెట్టుకున్నారు.ఈ బియ్యం మిక్స్ చేసినందుకు దీనికి అదనంగా చార్జి వసూలు చేస్తారు. ఇప్పటికే సన్నబియ్యం ధరలు ఆకాశానికి అంటాయి. ఇక ఎఫ్ఆర్‌కే పేరుతో మరింత దోచుకుంటారనేది తెలియనిది కాదు. అయితే ఉచితంగా లభించే రేషన్ బియ్యంలో ఎఫ్ఆర్‌కే మిక్స్ చేయడం.. ఎలాంటి పాలిష్ లేకుండా ఉన్న బియ్యాన్ని తినడం వల్ల మంచి ఆరోగ్యం సిద్ధిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఇక వేల రూపాయలు పెట్టి సన్నబియ్యం కోసం ఎగబడే బదులు రేషన్ షాపుల దగ్గర క్యూ కట్టి మరీ ఈ ఎఫ్ఆర్‌కే బియ్యం మిక్స్ చేసిన రేషన్ బియ్యాన్ని తినడమే అన్ని విధాలా శ్రేయష్కరం అంటున్నారు. అయితే పెద్దపల్లి తదితర ఏరియాలో ఇంకా నాన్ ఎఫ్ఆర్‌కే బియ్యం మిగిలి ఉన్నాయి. వీటిని ఖాళీ చేస్తున్నారు. వివిధ జిల్లాలకు పంపుతున్నారు. ఆ స్టాక్ అంతా అయిపోగానే జిల్లాల వారీగా రెడీగా ఉన్న బియ్యంలో ఎఫ్ఆర్‌కే మిక్సింగ్ ప్రాసెస్ జరుగుతుంది. అయితే దీనికి మరో రెండు నెలల కాలం పట్టొచ్చంటున్నారు అధికారులు. అందుకే రేషన్ దుకాణాల్లో బియ్యం చాలా ఆలస్యంగా వస్తున్నాయి. పెద్దపల్లి నుంచి ఈ బియ్యాన్ని డంప్ చేసే వరకు ప్రతీ నెల పదిహేను తారీఖు తర్వాత గానీ దుకాణాలకు రేషన్ రావడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరో రెండు నెలలు ఇదే రిపీట్ కానుంది. ఆ తర్వాత జిల్లాలోనే రెడీగా ఉన్న బియ్యంలో ఎఫ్ఆర్‌కే మిక్స్ చేసి పంపిణీ చేస్తారు. ఇక వీటిని బయట అమ్ముకోవడం మూర్ఖత్వమే అవుతుంది. బంగారంలా వీటిని తెచ్చుకుని తినడమే బెటర్... అలవాటు చేసుకోవాలి మరి. వేల రూపాయలు పెట్టి సన్నబియ్యం కన్నా ఇవి వంద రెట్లు మేలు.



## గుడ్డోల్ల ముత్యం కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నేత

**ఆర్మూర్‌విశాలభారతి:** శనివారం నాడు బీజేపీ నేత పైడి రాకేష్‌రెడ్డి మాయాపూర్ గ్రామంలోని గుడ్డోల్ల ముత్యం కుటుంబాన్ని పరామర్శించారు ఇటీవల ముత్యం తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు భూతం సాయి రెడ్డి మరియు మండల బిజెపి నేతలు పాల్గొన్నారు




## పంచాయతీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సిపిఐ మండల కార్యదర్శి తోట్ల ప్రభాకర్**

**నూతనకల్ విశాలభారతి:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు మల్టీపర్పస్ వర్కర్లు ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా చెత్తా ,చదరం ,మురికి కాలువలను శుభ్రం చేస్తూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ వీధులను పరిశుభ్రంగా ఉంచే కార్మికులకు వెంటనే వేతనాలు పెంచి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల తదితరులు పాల్గొన్నారు



## బోనాల పండుగ శుభాకాంక్షలు

**కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి**

**మేడిపల్లివిశాలభారతి:** తెలంగాణ సాంప్రదాయ పండుగలలో ఒకటైన బోనాల పండుగను భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి అన్నారు.భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అమ్మవారి దేవాలయ పరిసర ప్రాంతాలలో భక్తులకు ఏటువంటి ఇబ్బందులు కలుగకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు దొంతిరి సూచించారు.భక్తులు సమ్యవనంతో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకోని ఈ బోనాల పండుగను ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా డివిజన్ ప్రజలకు,పట్టణ ప్రజలకు,అధికారులకు ఆయన బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# పురాతన సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాల జాతర


**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి**







**సుల్తానాబాద్ విశాలభారతి:** పురాతన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాల జాతర నిలుస్తుందని ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో అంగరంగ వైభవంగా బోనాల జాతరనునిర్వహించారు ముందుగా విద్యార్థులతో పాటు ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి బోనంతో కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పండుగలకు నిలయమని పండుగల యొక్క విశిష్టతను కాపాటంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు ముందుంటాయన్నారు మన పురాతన పండుగలను ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు డిజిటల్ యోగంలో పండుగలకు ఇస్తున్న ప్రాముఖ్యత తగ్గిపోతుందని మన పండుగల ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకే విద్యార్థులకు పాఠశాలలోనే పండుగ లను వారిచేత నిర్వహింపచేసి భవిష్యత్తు తరాలకు బాసటగా నిలుస్తున్నామన్నారు మహిళలకు ప్రీతికరమైన పండుగ బోనాల పండుగ అని బోనం నెత్తిన ఎత్తుకోవడం ద్వారా వారి ఇళ్లల్లో సుఖసంతోషాలతో పాటు అష్టైశ్వర్యాలు కలుగుతాయి అన్నారు తెలంగాణ ప్రభుత్వం బోనాల పండుగకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్న బోనాల సమర్పణ అనంతరం అత్యంత కీలక ఘట్టమైన భవిష్యవాన్ని కార్యక్రమాన్ని ప్రజలందరూ ఆసక్తితో ఉత్కంఠతో ఎదురు చూస్తారని ఆషాఢ మాసంలో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి శాంతింపజేసి ఆశీర్వాదం పొందుతారని విద్యార్థులకు వివరించారు భవిష్యత్తులో మన విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారిలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించింది కే పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు అనంతరం విద్యార్థులు పాటలకు అనుగుణంగా చేసిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి అలాగే పాఠశాలలో నిర్వహించిన హౌస్ ఎలక్షన్స్ లో గెలుపొందిన క్యాప్టెన్ వైస్కాప్టర్లకు బ్యాడ్జీలను ధరింపజేశారు వారిచేత ప్రమాదం స్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకు బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతు భీమాకు రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

**మండల వ్యవసాయాధికారి దీప్తి**

**జఫర్ గడ్‌విశాలభారతి:** జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని రైతులు రైతుభీమా పథకానికి 18062023 వరకు పట్టా పాస్ బుక్కులు వచ్చి, ఇప్పటి వరకు రైతుభీమా దరఖాస్తు చేసుకోని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి దేవర దీప్తి శనివారం ఓ ప్రకటన తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 నుండి 59 సంవత్సరాలు (14081964 నుండి 14082005 మధ్య పుట్టిన వారు)వయస్సు కలిగిన వారు మాత్రమే అర్హులని అలాగే ఇది వరకు రైతుభీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులలో ఏమైనా మార్పులు ఉన్నా మీ నామినీని మార్చా లనుకన్నా మీ క్లస్టర్ పరిధిలోని ఏఈఓను వెంటనే సంప్రదించాలని మండల వ్యవసాయశాఖ అధికారి దీప్తి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు పాల్గొన్నారు.



## అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**- సీపీఎం**

**చిట్యాలవిశాలభారతి:** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం తోపాటు గృహ నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు.చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ముందు శనివారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో ఉరుమడ్ల గ్రామస్తులు ధర్నా చేసి తహశీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏండ్ల తరబడి పేదలు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతున్నా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్థలాలు మంజూరు చేయకపోవడం విచారకరం అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, మండల నాయకులు ఐతరాజు నర్సింహా,బెలిజ మల్లయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు పంది నరేష్,లోడె విష్ణుమూర్తి, కిరణ్, యాదయ్య, సత్తయ్య, రాములు, లక్ష్మి, సువర్ణ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

హౌజింగ్ రంగంలో క్రమంగా పెరుగుతున్న డిమాండ్ రెసిడెన్షియల్ ప్రాజెక్టుల ధరలను పెంచుతోంది. దేశవ్యాప్తంగా రియల్ రంగంలో ధరలపై అధ్యయనం చేసిన రియల్ ఎస్టేట్ బ్రోకరేజీ సంస్థ ప్రాప్ టైగర్.కామ్ దేశంలోని అన్ని ప్రధాన మెట్రో నగరాల్లో ధరలు మార్పు చెందుతున్నాయని వెల్లడించింది. ధరలు పెరుగుతున్న జాబితాలో గురుగ్రాం, బెంగుళూరు, అహ్మదాబాద్ తర్వాత హైదరాబాద్ నగరమే ఉంది. మిగిలిన అన్ని నగరాల్లోనూ ఇదే తీరుగా ధరల్లో మార్పులు వస్తున్నాయని నివేదికలో పేర్కొంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ధరల పెరుగుదల 5-6శాతం మేర ఉన్నట్లుగా నివేదికలో తేలింది.





**గతేడాదితో పోల్చితే 6శాతం మేర పెరిగినట్లుగా వెల్లడి**

**హౌజింగ్ వెంచర్లకు డిమాండ్‌తో ధరల పెరుగుదల**

**మిగతా మెట్రో నగరాల్లోనూ క్రమంగా ధరల్లో మార్పులు**

**దేశవ్యాప్తంగా రియల్ ధరలపై ప్రాప్ టైగర్ అధ్యయనం**

# సిటీలో పెరిగిన ఇండ్ల ధరలు



## జూన్-2023 నాటికి ధరల ట్రెండ్

| నగరం | క్యూ2-2023లో సగటు ధర | గతేడాదితో వ్యత్యాసం |
|---|---|---|
| అహ్మదాబాద్ | 3700-3900 | 7% |
| బెంగుళూరు | 6300-6500 | 9% |
| చెన్నయ్ | 5800-6000 | 3% |
| ఢిల్లీ ఎన్‌సీఆర్ | 4800-5000 | 6% |
| గురుగ్రాం | 7000-7200 | 12% |
| నోయిడా | 5600-5800 | 8% |
| హైదరాబాద్ | 6400-6600 | 5% |
| కోల్‌కతా | 4600-4800 | 6% |
| ముంబై | 10,100-10,300 | 3% |
| పుణే | 5600-5800 | 3% |
| పాన్ ఇండియా | 7000-7300 | 6% |

దేశంలోని ప్రముఖ ఆన్‌లైన్ రియల్ ఎస్టేట్ బ్రోకరేజీ సంస్థ ప్రాప్ టైగర్ రెసిడెన్షియల్ ప్రాజెక్టుల జాబితాను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం దేశంలో రెసిడెన్షియల్ ప్రాపర్టీ మార్కెట్ ఈ ఏడాది ఏప్రిల్‌జూన్ కాలంలో సగటు ధర 6% పెరిగిందని తేలింది. ధరల పెరుగుదలకు హౌజింగ్ రంగంలో డిమాండ్ ప్రధాన కారణమని ఆ నివేదికలో పేర్కొంది. రియల్ ఇన్‌సైట్ రెసిడెన్షియల్ ఏప్రిల్‌జూన్ 2023' పేరిట విడుదల చేసిన నివేదికలో దేశంలోని ప్రధాన నగరాల్లో నివాసయోగ్యత కలిగిన స్థిరాస్తులలో ధరలను విశ్లేషించింది. ఇందులో చదరపు అడుగుకు సగటు ధర రూ. 7,000 నుంచి 7,200కి చేరుకుందని పేర్కొంది. గతేడాదితో పోల్చితే 6% పెరుగుదల నమోదైనట్లుగా నివేదిక స్పష్టం చేసింది. నివేదికలో అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, ఢిల్లీ, ఎన్‌సీఆర్‌తోపాటు పుణే నగరాలు ఉన్నాయి. కోవిడ్ తర్వాత దేశంలోని ప్రధాన నగరాల్లో ఇండ్ల ధరలు క్రమంగా పెరుగుతున్నట్లుగా తేలింది. మూలధన విలువలలో పెరుగుదల ఉందని, దేశానికి కీలకమైన రియల్ ఎస్టేట్ మార్కెట్ పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నప్పటికీ, కొత్త ప్రాజెక్టులు గణనీయంగా పెరగడంతో ధరల పెరుగుదల పరిమితంగా ఉన్నట్లుగా ప్రాప్ టైగర్ బిజినెస్ హెడ్ వికాస్ వాధావన్ అన్నారు . పెద్ద కంపెనీల రాకతో ఆయా ప్రాంతాల్లో ధరల పెరుగుదల ఉందని, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ధరల్లో మార్పులు వస్తున్నట్లుగా నిపుణులు చెబుతున్నారు. గురుగ్రాం ప్రాంతంలో మార్కెట్ లగ్జరీ, మిడ్ సెగ్మెంట్ హౌజింగ్ ప్రాజెక్టులలో భారీగా క్రయవిక్రయాలు జరుగుతున్నట్లుగా గుర్తించింది. దీంతో గురుగ్రామ్ రెండో త్రైమాసిక ధరల్లో సగటున 12% ధర పెరుగుదల నమోదైనట్లుగా పేర్కొంది. అదేవిధంగా బెంగుళూరులో (9%), నోయిడా (8%)లో ఉన్నట్లుగా పెరుగుదల ఉన్నట్లుగా నివేదిక తేల్చింది. మెరుగైన సౌకర్యాలు, జీవనశైలిని కోరుకునే వారి సంఖ్య పెరగడంతో ధరల్లోనూ మంచి ప్రాజెక్టులకు డిమాండ్ ఏర్పడగా, సప్లయ్ పరిమితంగా ఉంటే ధరల పెరుగుదల మరింత ఎక్కువగా ఉండేదని పేర్కొంది. ఈ డేటా ప్రకారం అహ్మదాబాద్ 7%, చెన్నైలో ధరలు 3% పెరిగి చదరపు అడుగుకు రూ.5,800 నుంచి 6,000గా ఉన్నాయి. ఢిల్లీ NCR 6% వృద్ధిని గమనించి చదరపు అడుగుకు రూ. 4,800 నుంచి 5,000కి చేరుకుంది.

### హైదరాబాద్‌లోనూ వృద్ధి...

హైదరాబాద్ నగరంలో ఇండ్ల ధరలు పెరిగినట్లుగా తేల్చింది. చదరపు అడుగుకు ధర రూ. 6400-6600లుగా ఉండగా, గతేడాదితో పోల్చితే 5శాతం వృద్ధి ఉందని పేర్కొం. ఇక కోల్‌కతాలో 6% పెరుగుదలను నివేదించింది, మహారాష్ట్రలోని ముంబై, పుణే నగరాల్లో ధరల పెరుగుదల అతి తక్కువగా ఉండగా, వాటికి మెరుగైన ధరలు హైదరాబాద్‌లోనే ధరల పెరుగుదల ఉన్నట్లుగా తేల్చింది. అయితే ఇదే తరహా ధరలు పెరిగితే సామాన్యుడు సొంతింటి కలలు మరింత భారంగా మారే ప్రమాదం ఉందని వినియోగదారులు భావిస్తున్నారు. ధరలు, తనఖా రేట్లలో పెరుగుదల రెండూ ఉన్నప్పటికీ హౌజింగ్ సెగ్మెంట్‌కు డిమాండ్ ఎక్కువగానే ఉంది. రానున్న రోజులలో గృహ రుణాలపై వడ్డీ రేట్లు స్థిరంగా ఉన్న, తగ్గిన హౌజింగ్ రంగానికి మరింత డిమాండ్ వస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఏప్రిల్-జూన్ కాలంలో, ఎనిమిది ప్రధాన నగరాల్లో గృహాల విక్రయాలు 8% వార్షిక పెరుగుదలతో 80,250 యూనిట్లకు చేరుకున్నాయి. ముంబయి, పుణే నగరాల్లో అమ్మకాలు పుంజుకున్నట్లుగా తేలింది. కాగా గతేడాదిలో రెండో త్రైమాసికంలో 74,320 యూనిట్ల అమ్మకాలు జరిగాయి.




**దేశంలో గ్రీన్ బిల్డింగ్ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వ సహకారంతో సీఐఐ-ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ మొట్టమొదటి గ్రీన్ ప్రాపర్టీ షో ని నిర్వహించనుంది. సాంప్రదాయ భవనాల కంటే ఐజీబీసి సర్టిఫైడ్ ప్రీ-సర్టిఫైడ్ గ్రీన్ ప్రాజెక్ట్‌ల ద్వారా హరిత భవిష్యత్తు కోసం పెట్టుబడి పెట్టడానికి భావి కొనుగోలుదారులకు అవగాహన కల్పించేలా లక్ష్యంగా దేశం లోనే తొలిసారిగా జరుగుతున్న ప్రదర్శన ఇది. సిఐఐ హైదరాబాద్ - చైర్మన్ శేఖర్ రెడ్డి , ఐజిబిసి హైదరాబాద్ చాప్టర్ కో - చైర్మన్ శ్రీనివాస మూర్తి నేతృత్వంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మరియు ఐజిబిసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం ఆనంద్ ఇతర వాటాదారులు పాల్గొన్నారు.**

**"గ్రీన్ ప్రాపర్టీలను అన్వేషించడానికి మరియు స్థిరమైన నిర్మాణ పద్ధతుల గురించి మరింత తెలుసుకోవడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల కోసం, గ్రీన్ ప్రాపర్టీ షో ఒక ఆదర్శవంతమైన కార్యక్రమం. ఈ కార్యక్రమం గ్రీన్ బిల్డింగ్‌లో సరికొత్త ఆవిష్కరణలు, సాంకేతికతలు మరియు పరిష్కారాలను ప్రదర్శిస్తుంది. డెవలపర్‌లు, ఆర్కిటెక్ట్‌లు, ఇంజనీర్లు మరియు పర్యావరణ స్పృహ కలిగిన వ్యక్తులకు నెట్‌వర్క్, మార్పిడి ఆలోచనలు మరియు స్థిరమైన డిజైన్ మరియు నిర్మాణ పద్ధతులపై తగిన పరిజ్ఞానాన్ని పొందేందుకు ఇది ఒక వేదికను అందిస్తుంది" అని జోడించారు.**

# హైదరాబాద్ వేదికగా ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షో




**హైదరాబాద్-విశాల భారతి:**

గ్రీన్ ప్రాపర్టీ షో మొదటి ఎడిషన్ జూలై 28, 29, 30లలో హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరుగనుంది. ఈ మూడు రోజుల ఎక్స్‌పోలో నిర్మాణ ఉత్పత్తులు, సేవలతో పాటుగా గ్రీన్ రెసిడెన్షియల్ ప్రాపర్టీలను ప్రదర్శించనున్నారు. ఇది డెవలపర్‌లు మరియు పర్యావరణ స్పృహతో ఉన్న ప్రాపర్టీ కొనుగోలుదారుల మధ్య అర్థవంతమైన కనెక్షన్‌లను సులభతరం చేస్తుంది.

**గ్రీన్ ప్రాపర్టీ షోలో విశేషాలెన్నో...**

గ్రీన్ రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్ట్‌లను మూడు రోజుల ఎక్స్‌పోలో ప్రదర్శించనున్నారు ఐజీబీసీ సర్టిఫైడ్, ప్రీసర్టిఫైడ్ గ్రీన్ ప్రాజెక్ట్‌లను ప్రదర్శన జరగనుంది. 75 కంటే ఎక్కువ ఎగ్జిబిటర్లు గ్రీన్ ప్రాపర్టీలు, ఉత్పత్తులు, సేవలను ప్రదర్శించనున్నారు. సంప్రదాయ డెవలపర్‌ల కంటే అధిక పోటీ ప్రయోజనం కలిగించేలా, పర్యావరణహితమైన ప్రాజెక్టులను ప్రదర్శించనున్నారు.




బ్రాండ్ ఎక్స్‌పోజర్ పెరగటం, హరిత గుర్తింపు, జాతీయ, అంతర్జాతీయ కొనుగోలుదారులు, అద్దెదారులు మరియు పెట్టుబడిదారులను ఆకర్షించే వీలు ఉంది.

- నెట్ జీరో విధానాలపై అవగాహన కలిగించేలా హైదరాబాద్ పౌరులకు అందించనున్నారు. హరిత ఎంపికలు చేసుకునే అవకాశమూ కల్పిస్తుంది .
- తగ్గిన విద్యుత్, నీటి వినియోగం ద్వారా ఛార్జీలు కూడా తగ్గుతాయి. మెరుగైన నీరు, వ్యర్థ పదార్థాల నిర్వహణ, రీసైక్లింగ్ సౌకర్యాలపై అవగాహన కలిపిస్తారు. సిఐఐ తెలంగాణ చైర్మన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ లో జరుగుతున్న ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షోలో పాల్గొనడం వల్ల డెవలపర్‌లు తమ గ్రీన్‌రేటెడ్ ప్రాజెక్టులను ప్రదర్శించేందుకు, హరిత భవనాలు మరియు నిర్మిత పర్యావరణం పట్ల తమ నాయకత్వాన్ని, నిబద్ధతను ప్రదర్శించేందుకు చక్కటి వేదికగా మారనుంది. సాంప్రదాయ భవంతుల కంటే గ్రీన్ రేటింగ్ ప్రాజెక్ట్‌లను ఎంచుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు అన్నారు. సహజ వనరుల పరిరక్షణ, పర్యావరణ ప్రభావాలు తగ్గించడం వంటి వాటిపై సాధారణ ప్రజల్లో మరింత అవగాహన తీసుకురావడం ముఖ్య లక్ష్యమన్నారు.
- ఐజిబిసి హైదరాబాద్ చాప్టర్ కోఛైర్మన్ ఏఆర్ శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ "సంభావ్య గృహ కొనుగోలుదారులు వాతావరణ మార్పుల అంశాన్ని దృష్టిలో ఉంచుకుని తమ ఇళ్లను ఎంచుకోవడం గతంలో కంటే ఈ రోజు చాలా ముఖ్యమైనది. సహజ వనరులైన జీవవైవిధ్యం, గ్రీన్ కవర్ మరియు నీటి వనరుల పరిరక్షణ చాలా ముఖ్యమైనది. ఐజీబీసీ రేట్ చేయబడిన గ్రీన్ హోమ్‌లను ఎంచుకోవడం ద్వారా ఆస్తి యజమానులు, నివాసితులు తగ్గిన నిర్వహణ ఖర్చులు, శక్తి, నీటి వినియోగం వంటి ఆర్థిక ప్రయోజనాలతో పాటుగా మెరుగైన నివాసి ఆరోగ్యం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి వంటి ప్రయోజనాలనూ పొందవచ్చు. ఐక్యరాజ్యసమితి యొక్క సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (UNSDG లు)తో చేయబడ్డాయి " అని అన్నారు.
- సీఐఐ ఐజిబిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెఎస్ వెంకటగిరి మాట్లాడుతూ "హరిత పద్ధతులు, సాంకేతికతలను ప్రోత్సహించడంలో నిర్మాణ రంగం ముందంజలో ఉంది. దేశంలో 10.27 బిలియన్ చదరపు అడుగుల గ్రీన్ బిల్డింగ్ విస్తీర్ణం కలిగి ఉంది. మొత్తం మీద 11,000 ప్రాజెక్ట్‌లను కవర్ చేస్తూ ఉంది. గ్రీన్ బిల్డింగ్ ఫుట్‌ప్రింట్ పరంగా భారతదేశం టాప్ 3 దేశాలలో ఒకటిగా నిలిచింది. హరిత భవనాలు వనరులను సంరక్షించడమే కాకుండా నివాసితుల ఆరోగ్యం & శ్రేయస్సును కూడా మెరుగుపరుస్తాయని ఆధారాలు పెరుగుతున్నాయి" అని అన్నారు.
- ఐజీబీసీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్ వాతావరణ మార్పు, ఇంటి యజమానులపై దాని ప్రభావం మొదలు గ్రీన్ ఉత్పత్తులు, సాంకేతికతలు, పదార్థాలు, నివాసితుల శ్రేయస్సు వరకు దృష్టి సారించే అంశాలను వివరించారు.
- తెలంగాణలోని 700 కంటే ఎక్కువ ప్రాజెక్టులు ఐజీబీసీతో హరితంగా మారాయి. దాదాపు 1.12 బిలియన్ చదరపు అడుగుల గ్రీన్ బిల్డింగ్ ఫుట్‌ప్రింట్ ఉంది" అని అన్నారు. మంత్రి కెటి రామారావు, హరీష్ రావు, శేఖర్ రెడ్డితో ఆవిష్కరించారు



తెలుగు సినీ పరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, పవన్ కళ్యాణ్‌సాయి ధరమ్ తేజ్ ద్వయం మొదటి సారి కలిసి నటిస్తున్న 'బ్రో' చిత్రం కోసం జీ స్టూడియోస్‌తో చేతులు కలిపింది. సముద్రఖని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించిన ఈ సినిమా జూలై 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రోమోలు, టీజర్, మొదటి పాట 'మై డియర్ మార్కండేయ'కు అద్భుతమైన స్పందన రాగా, ఈరోజు 'బ్రో' నుండి రెండవ పాట 'జాణవులే' విడుదలైంది. ఎస్ థమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. స్వరకర్త స్వయంగా కె ప్రణతితో కలిసి ఆలపించిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. 'జాణవులే' పాట విడుదల కార్యక్రమం తిరుపతిలో అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి ధరమ్ తేజ్, సముద్రఖని, ప్రముఖ నిర్మాత ఎన్.వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అభిమానుల కేరింతల మధ్య ఎంతో ఆహ్లాదకరంగా సాగిన ఈ వేడుకలో సాయి ధరమ్ తేజ్ మాట్లాడుతూ.. "మా గురువు, మేనమామ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారి ప్రేమ, ఆశీస్సులు మాపై ఎల్లప్పుడూ ఉంటాయి. ఆయనతో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. అలాగే మీ ప్రేమ, అభిమానం నాపై ఎప్పుడూ ఇలాగే కురిపించాలని కోరుకుంటున్నాను. రోడ్డు ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. జూలై 28 న థియేటర్లలో గోల చేయడానికి సిద్ధంగా ఉండండి" అన్నారు. సముద్రఖని మాట్లాడుతూ.. "నా బ్రో సాయి ధరమ్ తేజ్ తో కలిసి పని చేయడం ప్రతిరోజూ పండగలా ఉంటుంది. బిగ్ బ్రో కళ్యాణ్ గారికి థాంక్స్ చెబుతూనే ఉంటాను. సినిమాలో ఆయన దేవుడిలా దిగి వస్తారు. త్రివిక్రమ్ అన్నయ్యకి, నిర్మాతలు విశ్వప్రసాద్ గారు, వివేక్ గారికి ధన్యవాదాలు. జీవితంలో మరిచిపోలేని సినిమా ఇది. మీతో కలిసి ఈ సినిమా చూడటం కోసం జూలై 28 కోసం ఎదురుచూస్తున్నాను" అన్నారు.

# బ్రో చిత్రం నుంచి యుగళగీతం 'జాణవులే'

# నా మొదటి పారితోషికం చారిటీకి..

సితార ఘట్టమనేని

హైదరాబాద్ పార్క్ హయత్... సితార ఘట్టమనేని తన అమ్మ నమ్రత ఘట్టమనేనితో కలిసి PMJ జ్యువెల్స్ సితార సిగ్నేచర్ కలక్షన్స్ మరియు లుక్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. సితార ఓ వాణిజ్య ప్రకటనలో నటించినందుకు తన తొలి పారితోషకాన్ని చారిటీ కోసం వెచ్చించానని సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత కుమార్తె సితార ఘట్టమనేని అన్నారు. ఆమె నటించిన PMJ జ్యువెల్స్ షార్ట్ స్వీట్ ఫీచర్ ఫిల్మ్ "ప్రిన్సెస్" ప్రివ్యూతో పాటు, ఆమె తన తల్లి నమ్రత ఘట్టమనేనితో కలిసి బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో లుక్ బుక్ SITARA కలెక్షన్‌ను కూడా ప్రారంభించింది. దేశంలో తన పేరు మీద సిగ్నేఛర్ కలక్షన్స్ స్టార్ సితార. ఈ సందర్భంగా సితార మీడియాతో ముచ్చటించారు. తనకు సినిమాలంటే ఇష్టమని, సినిమాల్లో నటించడమంటే చాలా ఆసక్తి అని చెప్పింది. తన తల్లి నుంచి ఎంతో ఆత్మవిశ్వాసం నేర్చుకున్నానని చెప్పింది. న్యూయార్క్‌లోని టైమ్స్ స్క్వేర్‌లో PMJ జ్యువెల్స్ ద్వారా SITARA సిగ్నేఛర్ కలక్షన్స్ ప్రారంభించడం పట్ల తన తండ్రి మహేష్ బాబు చాలా సంతోషంగా ఉన్నారని ఆమె అన్నారు. మరియు అతను యాడ్ వీడియో చూసినప్పుడు చాలా ఎమోషనల్ అయ్యాడు. నమ్రత కూడా తమ కొడుకు గౌతమ్ సినిమాల్లోకి రావచ్చని, అయితే ప్రస్తుతం అతని చదువుపై ఆసక్తి ఉందని చెప్పారు. శౌర్య పరువు దర్శకత్వం వహించిన ఈ షార్ట్ ఫిల్మ్‌ని PMJ జ్యువెల్స్ అధికారికంగా జూలై 19, 2023న విడుదల చేయనుంది.



# బేబీ సినిమాను ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులకు ప్రత్యేక ధన్యవాదాలు

## : థాంక్స్ మీట్‌లో మూవీ టీమ్



మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ మీద ఎస్‌కేఎన్ నిర్మించిన చిత్రం బేబీ. ఈ చిత్రానికి సాయి రాజేష్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించారు. ఈ మూవీ జూలై 14న రిలీజ్ అయింది. ప్రీమియర్ షోల నుంచే పాజిటివ్ టాక్ వచ్చింది. ఇక ఈ సినిమా మొదటి రోజు రికార్డ్ కలెక్షన్లను రాబట్టింది. ఈ సినిమా గ్రాండ్ సక్సెస్ అయింది. దీంతో సినిమాను ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్ చెప్పేందుకు చిత్రయూనిట్ థాంక్యూ మీట్‌ను నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో సాయి రాజేష్ మాట్లాడుతూ.. 'నేను మామూలుగా చకచకా పరిగెత్తేలా స్క్రిప్ట్ రాస్తాను. కానీ ఈ బేబీ కథ రాస్తున్నప్పుడు మాత్రం ఈ కథని, పాత్రలని మెల్లిగానే చూపించాలని అనుకున్నా. ఇలా స్లో నెరేషన్‌తో సినిమా తీస్తే ఆడుతుందో లేదో అని అనుకున్నాను. కానీ ప్రేక్షకులు మాత్రం ప్రతీ సీన్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. తిట్టే వాళ్లు తిడుతున్నారు.. పొగిడే వాళ్లు పొగుడుతున్నారు.. నేను అన్నింటినీ స్వీకరిస్తాను. సెన్సార్ వల్ల ఇంకా చాలా కట్ అయ్యాయి. కానీ నాకు ఇది తప్పలేదు. అలాంటి పదాలు పెట్టినందుకు ఓ పది టికెట్లు తెగుతాయని మాత్రం కాదు' అని అన్నారు. నిర్మాత ఎస్ కే ఎన్ మాట్లాడుతూ.. 'ఈ సినిమాకు ఫస్ట్ రివ్యూ ఇచ్చిన మీడియాకు థాంక్స్. మీడియాలో నా స్నేహితులకు నచ్చితే చాలని అనుకున్నాను. అందరూ అద్భుతంగా ఉందని, మంచి సినిమా తీశావని అన్నారు. సినిమాను చూసి ప్రేక్షకులు ఏడుస్తూ బయటకు వచ్చారు.. బయ్యర్లంతా నవ్వుతూ వచ్చారు.. అంటే నా సినిమా సక్సెస్ అయిందని అర్థమైంది. ప్రస్తుతం బేబీ సక్సెస్ మూడ్‌లో ఉన్నాం. మూడేళ్లు కష్టపడి సినిమాను చేశాం. లాస్ట్ పదిహేను రోజులు నిద్రాహారాలు మానేసి పని చేశాం. నిన్న రాత్రి సంతృప్తిగా భోజనం చేసి పడుకున్నాం. మెజార్టీ ఆడియెన్స్‌కు సినిమా నచ్చితే సక్సెస్ అవుతుంది. అలా మా బేబీ సినిమా సక్సెస్ అయింది. మా ఈ విజయం అందరిది. ఏ ఒక్కరిదో కాదు' అని అన్నారు.

# జూలై 21న డిటెక్టివ్ కార్తీక్



మిస్టర్ అండ్ మిస్, ఓ స్త్రీ రేపు రా, మహానటులు వంటి చిత్రాలతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్న అశోక్ రెడ్డి తాటిపర్తి రీడింగ్ ల్యాంప్ క్రియేషన్స్ పై నిర్మాతగా చేస్తున్న కొత్త సినిమా డిటెక్టివ్ కార్తీక్. ఈ చిత్రానికి వెంకట్ నరేంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. రజత్ రాఘవ్, గోల్డీ నిస్సీ, శ్రుతి మోల్, అనుష నూతల, మ్యాడీ, అభిలాష్ బండారి మరియు యేషో భరత్ రెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మర్డర్ మిస్టరీ నేపథ్యంతో తెరకెక్కిన ఈ సినిమా ఈ నెల 21న విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా చిత్ర ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. డిటెక్టివ్ కార్తీక్ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే...పదో తరగతి చదువుతున్న ఒక అమ్మాయి హత్యకు గురవుతుంది. ఆ అమ్మాయి కేసు ఇన్వెస్టిగేట్ చేస్తున్న సంధ్య అనే యువతి కూడా మిస్సింగ్ అవుతుంది. సంధ్యను ప్రేమిస్తున్న అబ్బాయి కార్తీక్ ఆమె మిస్సింగ్ కేసుతో పాటు పాటు స్కూల్ స్టూడెంట్ మర్డర్ కేసును కూడా ఛేదించాలని చూస్తాడు. కానీ అతని ఇన్వెస్టిగేషన్ లో ఎన్నో డౌట్స్, హర్డిల్స్ ఎదురవుతాయి. ఎన్ని కోణాల్లో చూసినా క్లూస్ దొరకవు. ఇంత క్లిష్టమైన కేసును హీరో ఎలా సాల్వ్ చేసేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేశాడు అనే అంశాలతో ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. స్మాల్ బడ్జెట్ లో కూడా టెక్నిక్ ఉంటే మేకింగ్ లో మంచి క్వాలిటీ తీసుకురావచ్చని ఈ చిత్ర ట్రైలర్ చూపించింది.



# ఆ పిలుపుకి దూరమైనా!

పిల్లలు ఎంత పెద్దవారైనా తల్లిదండ్రులకు మాత్రం ఎప్పటికీ చిన్న పిల్లలే. అందుకే ఎంత వయసొచ్చినా ముద్దు పేర్లతోనే సంబోధిస్తుంటారు. లడ్డూ..కన్న..బుజ్జీ..నాన్న అంటూ తల్లిదండ్రులు మారం చేస్తుంటారు. అందులోనూ హైఫై ఫ్యామిలీలోనూ...సెలబ్రిటీ కుటుంబాల్లో ఉండే గారాబాలు నెక్స్ట్ లెవల్లో ఉంటాయి. తాజాగా బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ ని మామ్ శ్రీదేవి ఎలా గారాబం చేసేవారో? తెలిపింది. చిన్న వయసు నుంచి పెద్దయిన సరే జాన్వీని మామ్ ఎప్పుడూ లడ్డూ అనే పిలిచేవారుట. `ఊహ తెలిసిన దగ్గర నుంచి చనిపోయే వరకూ అదే పిలుపుతో అమ్మ ప్రేమను పొందేదాన్ని. కానీ ఇప్పుడా పిలుపు దూరమైంది. ఆ జ్ఞాపకాలు గుర్తొస్తే చాలా బాధగా ఉంటుంది. ఏదో కోల్పోయామే మనోవేదనకి గురవుతుంటా. అన్ని ఉన్నా అమ్మ లేని లోటు కనిపిస్తూనే ఉంటుంది. తల్లి ప్రేమకి అవదుల్లేవ్. అమ్మతో గడిపిన ప్రతీ క్షణం ఎంతో గొప్ప విలువైనది. అమ్మ చనిపోయాక చాలా సమయం సెట్లోనే ఉండిపోయా. తను దూరమైన క్షణం నుంచి ఇప్పటివరకూ నాకు అంతా శూన్యంలా అనిపిస్తుంది. అమ్మను కోల్పోవడం ఓ యుద్దంలా అనిపిస్తుంది. అమ్మ చనిపోయిన సమయంలో ధడక్ షూటింగ్ లో ఉన్నా. ఆ తర్వాత కొన్ని రోజులకు సెట్స్ కి వెళ్లినా షూటింగ్ లో సరిగ్గా పాల్గొనే దాన్ని కాదు. మనసు పెట్టి పని చేయలేకపోయే దాన్ని` అని తెలిపింది. ఇక జాన్వీ కెరీర్ సంగతి చూస్తూ `దేవర` సినిమాతో టాలీవుడ్ లో లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటిస్తోంది. జాన్వీ ఎంట్రీ కోసం టాలీవుడ్ ఎప్పటి నుంచో వెయిట్ చేస్తోంది. శ్రీదేవి లేకపోయినా ఆమా జ్ఞాపకార్థం జాన్వీని తెరపైన చూసుకోవాలని తెలుగు అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ఆ కోరిక వచ్చే ఏడాది నెరవేరబోతుంది. అలాగే బాలీవుడ్ లోనూ మరో రెండు సినిమాలు చేస్తోంది.



# పాజిటివ్ టాక్‌తో 'రివెంజ్'

ఆది అక్షర ఎంటర్టైన్ మెంట్స్ పతాకంపై బాబు పెదపూడి హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రం 'రివెంజ్'. నేహదేశ్ పాండే హీరోయిన్. రెట్టడి శ్రీనివాస్ దర్శకుడు. ఈ చిత్రం ఈ శుక్రవారం విడుదలై విజయవంతంగా రన్ అవుతోంది. ఈ సందర్భముగా ఈ రోజు ఫిలింఛాంబర్‌లో సక్సెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలుగు ఫిలిం ఛాంబర్ ప్రెసిడెంట్ బసిరెడ్డి మాట్లాడుతూ...'' ఇటీవల కాలంలో మన తెలుగు సినిమాలు ఇంటర్నేషనల్ స్థాయిలో ఆడుతోన్న సంగతి తెలిసిందే. ఇంకా పెద్ద ఎత్తును ప్రమోషన్ చేసి భారతీయులు ఉన్న ప్రతీచోట పెద్ద సినిమాలతో పాటు చిన్న చిత్రాలు కూడా రిలీజ్ చేయాలి. సినిమా విడుదలై పాజిటివ్ టాక్‌తో రన్ అవుతోంది. ఇంకా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటూ ఇందులో నటించిన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నా' అన్నారు. తెలుగు ఫిలించాంబర్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ....''సినిమా మీద పాషన్‌తో బాబు పెదపూడి ఈ సినిమా చేశారు. నటిస్తూ స్వయంగా నిర్మించారు. కమల్ హాసన్‌గారి 'ఎర్రగులాబీలు' తరహా కాన్సెప్ట్‌తో అన్ని వర్గాలకు నచ్చేలా 'రివెంజ్' సినిమా చేశారు. ఇప్పటికే విడుదలైన సినిమాకు మంచి పేరు వస్తోంది. ఇంకా పెద్ద విజయాన్ని అందించాలని ప్రేక్షకులను కోరుకుంటూ దర్శక నిర్మాతలకు నా శుభాకాంక్షలు'' అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.